TIMES OF VARTHA (07-11-2024)MAD_times of varha main (13-2).qxd 11/7/2024 6:31 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ గురువారం, 07 - నవంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 93 పేజీలు 08 వెల : 6/-

ట్రంప్ విజయం

- ఉత్కంఠగా సాగిన అమెరికా అధ్యక్ష ఎన్నికలు
- ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌పై స్పష్టమైన ఆధిక్యత

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించారు. డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి, దేశ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌పై ఆయన స్పష్టమైన ఆధిక్యతను కనబరిచారు. దీంతో ట్రంప్ 47వ దేశాధ్యక్షుడిగా, రెండోసారి శ్వేతసౌధంలో అడుగు పెట్టబోతున్నారు. విజయానికి అవసరమైన 270 ఓట్లను ఆయన సునాయాసంగా సాధించారు. స్వింగ్ రాష్ట్రాలలో ట్రంప్‌దే పైచేయి అయింది. కడపటి వార్తలు అందేసరికి ట్రంప్‌కు 279, హారిస్‌కు 223 ఎలక్టొరల్ ఓట్లు వచ్చాయి. కాగా సెనెట్‌లో కూడా రిపబ్లికన్లు ఆధిక్యత సంపాదించారు. ట్రంప్ విజయంతో అమెరికా డాలర్ విలువ పెరిగింది. బిట్‌కాయిన్ రికార్డు స్థాయికి చేరింది. అనేక ఈక్విటీ మార్కెట్లు ముందంజ వేశాయి. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్‌ను పలువురు ప్రపంచ నేతలు అభినందించారు. ప్రధాని నరేంద్ర మోడీ, జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా, దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్, జోర్డాన్ రాజు అబ్దుల్లా-2, జింబాబ్వే అధ్యక్షుడు ఎమ్మెర్సన్ మ్నాంగాగ్వా, ఇథియోపియా ప్రధాని అబిరు అహ్మద్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తదితర నేతలు ట్రంప్‌కు శుభాకాంక్షల సందేశాలు పంపారు.

ఏ రాష్ట్రం ఎవరికి ?

అమెరికాలోని ఏడు స్వింగ్ రాష్ట్రాలలో ఉత్తర కరోలినా, జార్జియా, పెన్సిల్వేనియా, విస్కాన్‌సిన్‌లలో ట్రంప్ విజయం సాధించారు. మరో మూడు రాష్ట్రాలలోనూ ఆయనే ఆధిక్యతలో ఉన్నారు. ఫ్లోరిడాలో ట్రంప్ విజయం సాధించడంతో ఆయనకు 30 ఎలక్టొరల్ కాలేజీ ఓట్లు లభించాయి. 2020 ఎన్నికలలో కూడా ఫ్లోరిడాలో ట్రంప్‌కే విజయం చేకూరింది. టెక్సాస్‌లో సైతం ట్రంప్ ఆధిక్యత కనబరిచారు. ఆయన వరుసగా మూడోసారి ఈ రాష్ట్రంలో సత్తా చాటారు. టెక్సాస్‌లోని మొత్తం 40 ఎలక్టొరల్ ఓట్లూ ట్రంప్‌కే దక్కాయి.
రిపబ్లికన్లకు గట్టి పట్టున్న దక్షిణ కరోలినా, ఇండియానాలో ట్రంప్ వైపే ఓటర్లు మొగ్గు చూపారు. డెమొక్రాట్ల ప్రభావం అధికంగా ఉన్న న్యూయార్క్, మాసాచూసెట్స్, ఇల్లినాయిస్‌లో కమలా హారిస్‌దే పైచేయి అయింది. వాషింగ్టన్, ఒరేగాన్, కాలిఫోర్నియా, కొలరాడో, న్యూ మెక్సికో, మిన్నెసోటా, ఇల్లినాయిస్, న్యూయార్క్, వర్జీనియా, న్యూ హాంప్‌షైర్, కన్నెక్టికట్, వెర్మంట్ రాష్ట్రాలలో హారిస్‌కు ఆధిక్యత లభించింది. ఇడాహో, ఉతా, మాంటానా, వ్యోమింగ్, నార్త్ డకోటా, సౌత్ డకోటా, నెబ్రాస్కా, కాన్‌సాస్, ఒక్లహోమా, లోవా, మిస్సౌరీ, అర్కాన్సస్, లొసియానా, విస్కాన్సిన్, ఇండియానా, ఒహియో, టెన్నెస్సీ, వెస్ట్ వర్జీనియా, నార్త్ కరోలినా, మిసిసిపీ, అలబామా, జార్జియా, సౌత్ కరోలినా, ఫ్లోరిడా వంటి రాష్ట్రాలు ట్రంప్‌కే ఓటేశాయి.

యుద్ధాలకు ముగింపు పలుకుతా

ఫ్లోరిడాలోని వెస్ట్ పామ్ బీచ్‌లో పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలను ఉద్దేశించి ట్రంప్ ప్రసంగిస్తూ తనను ఎన్నుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అమెరికాకు 45వ, 47వ అధ్యక్షుడిగా ఎన్నికయ్యానని అన్నారు. తుదిశ్వాస విడిచే వరకూ ప్రజల కోసమే పోరాడతానని ప్రకటించారు. పటిష్టమైన, సురక్షితమైన, సౌభాగ్యవంతమైన అమెరికాను సాధించే వరకూ విశ్రమించబోనని చెప్పారు. ప్రపంచంలోని కొన్ని దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొనడంపై ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధాలకు ముగింపు పలికి, శాంతియుత వాతావరణం ఏర్పడేలా కృషి చేస్తానని చెప్పారు. అయితే ఆయన తన ప్రసంగంలో ఎక్కడా ఉక్రెయిన్, ఇజ్రాయిల్ పేర్లను ప్రస్తావించలేదు. తన హయాంలో యుద్ధాలే జరగలేదని, ఐఎస్ఐఎస్‌ను నామరూపాలు లేకుండా చేశానని చెప్పుకొచ్చారు.

అప్పుడేం జరిగింది?

గత ఎన్నికలలో పరాజయం పాలైనా ట్రంప్ దానిని అంగీకరించలేదు. యూఎస్ కాపిటాల్‌లో పెద్ద ఎత్తున హింస చెలరేగింది. ద్రోహానికి పాల్పడ్డారన్న ఆరోపణపై ట్రంప్‌కు శిక్ష కూడా విధించారు. ఆయనపై రెండు సార్లు హత్యాయత్నాలు జరిగాయి. అయినప్పటికీ ట్రంప్ అసాధారణ రీతిలో విజయాన్ని చేజిక్కించుకున్నారు. విస్కాన్సిన్ రాష్ట్రంలో గెలుపుతో ఆయనకు విజయానికి అవసరమైన 270 ఎలక్టొరల్ ఓట్లు లభించాయి.

జనగణనలో కులగణన చేర్చండి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాజ్ భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలో బుధవారం నుంచి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వే తీరును గవర్నర్‌కు సిఎం రేవంత్ వివరించారు. ఈ ప్రక్రియకు సంబంధించి పూర్తి స్థాయి వివరాలను గవర్నర్‌కు సిఎం తెలియచేశారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వే దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా నిలవనుందని సిఎం తెలిపారు. 2025 చేపట్టే దేశవ్యాప్త జనగణనలో ఈ కులసర్వేను పరిగణలోకి తీసుకునే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని సిఎం రేవంత్ గవర్నర్‌ను కోరారు. ఈ సందర్భంగా తన సోదరుడి కూతురు వివాహానికి సిఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌ను ఆహ్వానించారు. సిఎం రేవంత్ వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, గుత్తా అమిత్ రెడ్డిలు ఉన్నారు.

ముగ్గురూ కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు

కాంట్రాక్టులు అన్నింటినీ ఆ 2 సంస్థలకే కట్టబెడతారా?

'కొడంగల్'లో సీఎం రేవంత్ వాటా ఎంత? ఢిల్లీ వాటా ఎంత?

సీఎం చెప్పినట్లే చేస్తే అధికారుల ఉద్యోగాలు ఊడుతాయ్ : కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సీఎం రేవంత్‌రెడ్డి, మేఘా అధినేత కృష్ణారెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. ఈ ముగ్గురూ కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆంధ్రా కంపెనీ, ఈస్ట్ ఇండియా అరాచక కంపెనీ అని గతంలో విమర్శించిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు అదే మేఘా కంపెనీకి పలు కాంట్రాక్టులు ఎలా కట్టబెట్టారని ప్రశ్నించారు. దొంగలు, దొంగలు కలసి ఊళ్లు పంచుకున్నట్లు రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నింటినీ పొంగులేటికి చెందిన సంస్థ, మేఘా సంస్థకు కట్టబెడుతున్నారని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారులు, ఇంజనీర్లు రేవంత్‌రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే మేము అధికారంలోకి వచ్చాక విచారణ ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్ ఉద్యోగం ఊడిపోతుందని, ఆ తర్వాత అధికారుల ఉద్యోగాలూ ఊడుతాయని వ్యాఖ్యానించారు. మూసీ ప్రాజెక్టు కోసం రేవంత్ ఆగమాగం అవుతున్నారని, ఇప్పటికిప్పుడు కాంట్రాక్టులు అప్పజెప్పి.. అక్రమంగా డబ్బులు రాబట్టాలని చూస్తున్నారన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకానికి వెచ్చించనున్న రూ.4,350కోట్లలో రేవంత్ వాటా ఎంత? ఢిల్లీ వాటా ఎంత? అని నిలదీశారు. అమృత్ టెండర్లను సీఎం తన బావమరిదికి ఇచ్చిన విషయంలో కేంద్ర సంస్థలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ కలిసి పని చేస్తున్నాయని, వాటి బాగోతాలను ఒక్కొక్కటిగా బయటపెడతానని అన్నారు. "వాళ్లు, వీళ్లు జైలుకుపోతారని చెప్పడానికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎవరు? ఆయనేమైనా హోంమంత్రా..? పోలీస్ ఉన్నతాధికారా..? బాంబులు పేల్చడం కాదు.. ముందు ఆయనే జైలుకు పోవడానికి సిద్ధంగా ఉండాలి. ఎవ్వరు, ఎప్పుడు అరెస్ట్ అవుతారో మంత్రి చెబుతారా? వీళ్లు ప్రభుత్వం నడుపుతున్నారా..? సర్కస్ నడుపుతున్నారా?" అని ఎద్దేవా చేశారు. కాగా, ఢిల్లీ ముందు మోకరిల్లడం కాదు.. పండించిన పంటకు భద్రత లేక గొల్లుమంటున్న రైతన్నల మొహం వైపు చూడాలని సీఎం రేవంత్‌ను ఉద్దేశించి ఎక్స్ వేదికగా కేటీఆర్ వ్యాఖ్యానించారు. రైతన్నల కన్నీళ్లు తుడిచే ప్రయత్నం చేయాలని సూచించారు. కాగా, ఈనెల 9న జరిగే మలేషియా తెలంగాణ అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాలకు కేటీఆర్ హాజరుకానున్నారు. ఈ ఉత్సవాల పోస్టర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించారు.

నైపుణ్యం ఉంటేనే ఉద్యోగాలు

డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచాం : ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలోని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులు బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎంను కలిసి డైట్ చార్జీలు పెంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనీ, అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇటీవలే 21వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్టు గుర్తు చేశారు. అలాగే కొత్తగా మెగా డీఎస్సీ నిర్వహించి 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని పేర్కొన్నారు. "ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నాం. వచ్చే విద్యాసంవత్సరంలోపు వాటిని అందుబాటులోకి తీసుకొస్తాం.. చదువుతో పాటు నైపుణ్యం ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయి. అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణనందించేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నాం. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. తెలంగాణ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోంది. విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన అవకాశాలను అందిపుచ్చుకుని విద్యలో

మిగతా 8లో..

మూసి పునర్జీవ సీఎం పాదయాత్ర

సభా స్థలాన్ని పరిశీలించిన ప్రజాప్రతినిధులు అధికారులు

రైతులు, ప్రజల కష్టాలను తీర్చేందుకే ముఖ్యమంత్రి మూసీ పాదయాత్ర

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగం భీమలింగంపల్లి క ప్రాణాంతక మూసి పారివాక ప్రాంతాన్ని ఈనెల 8న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్న సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లు ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను సంబంధిత అధికారులతో పర్యటించారు. సీఎం పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా అధికార యంత్రాంగాన్ని చేస్తూ సమావేశాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి పుట్టినరోజు మూసి పాదయాత్ర ఈనెల 8న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పుట్టినరోజును కుటుంబ సమేతంగా జరుపుకునేందుకు హెలికాప్టర్లో యాది గుట్టకు చేరుకోనున్నారు. ఆరోజు ఉదయమే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్న అనంతరం రోడ్డు మార్గాన వలిగొండ మండలం భీమ లింగంపల్లి వాహక ప్రాంతాన్ని పరిశీలించనున్నారు. తదనంతరం రైతులతో సమావేశం కానున్నారు. మూసి పరివాహక ప్రాంత రైతుల ప్రజలు దశాబ్దాల తరబడి నష్టపోతున్న తీరును అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ పరిపాక ప్రాంత రైతుల ప్రజల చిరకాల కోరికలను తీర్చేందుకు, మూసి ప్రక్షాళన చేసి సాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ప్రాంతానికి సందర్శించనున్నారని కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలకాలని కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు. అంతేగాక మల్లన్న సాగర్ నుండి కొండపోచమ్మ మీదుగా ఈ ప్రాంతానికి మంచినీరు అందించేందుకు ముఖ్యమంత్రి 200 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేయనున్నారని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్లు జిల్లా అధికారులు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన 2000 మంది పోలీసులతో బందోబస్తు

రాచకొండ సిపి సుధీర్ బాబు

ఈనెల 8న నల్గొండ మండలం భీమ లింగం తత్వ మూసి కాలువను మూసి పునరుజ్జీవకోసం చేపట్టనున్న పాదయాత్ర సందర్భంగా రాచకొండ పోలీస్ యంత్రాంగం 2000 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నామని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. టాస్క్ ఫోర్స్ మహిళా పోలీసులు ఇతరేతర పోలీస్ విభాగానికి చెందిన అధికారులతో

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 07-11-2024

జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అశోక్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిగా పి. అశోక్ బాధ్యతలు స్వీకరించారు. తాజాగా జరిగిన బదిలీలలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వర్తించిన అశోక్ నిజామాబాద్ కు బదిలీపై వచ్చారు. ఇదివరకు జిల్లా విద్యాశాఖ అధికారిగా నిజామాబాదులో పనిచేసిన ఎన్వి దుర్గాప్రసాద్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అశోక్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈయన నిజామాబాద్ జిల్లా వాస్తవ్యులకు సుపరిచితులే. కాగా ఆయన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాకతీయ జూనియర్ కాలేజీలో గతంలో గణిత శాస్త్ర విభాగాధిపతిగాను పనిచేశారు. దీంతో ఆయనకు నిజామాబాద్ జిల్లాతో సంబంధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయనను జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘాలు, విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది కలిసి ఘనంగా స్వాగతిస్తూ సన్మానించి అభినందించారు. అంతకుముందు దుర్గాప్రసాద్ చేతుల మీదుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ కు బాధ్యతలను అప్పగించారు.

ఇంటింటి సర్వేకు అందరూ సహకరించాలి

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కోరారు. సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని సూచించారు. దర్పల్లి మండలం సీతాయిపేట్ లో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను చూసి, వాటిపై నమోదు చేసిన ఇంటి నెంబరు, ఎన్యూమరేషన్ బ్లాక్, క్రమ సంఖ్య తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా సర్వే జరపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇంటింటి సర్వే కోసం ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా మొత్తం 3245 ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలోని రికార్డుల ఆధారంగా ఎన్యూమరేషన్ బ్లాక్ లను గుర్తించామన్నారు. ఒక్కో బ్లాక్ కు ఒకరు చొప్పున ఎన్యూమరేటర్లను నియమించామని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే నిర్వహించాల్సిన తీరుపై వారికి శిక్షణ తరగతుల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించామని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఈ నెల 6, 7, 8, తేదీలలో మూడు రోజుల పాటు హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఈ నెల 9వ తేదీ నుంచి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని వివరించారు. సర్వే బృందానికి నిర్ణీత సమాచారాన్ని అందజేస్తూ, జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతానికి అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు.

వడ్లకొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి అదనపు కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

వడ్లకొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ తనికి చేశారు. మాక్లూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని మాదపూర్,కల్లడి, మాక్లూర్ కేంద్రంలో గల వడ్ల కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తనికి చేశారు. రైతులు అరుంగాలాలు కష్టపడి పండించిన దాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రల ద్వారా విక్రహించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని,రైతులకు సూచించారు. కాటా (తూకం) చేసిన తరువాత వెంటనే రైస్ మిల్లర్లకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు . కార్యక్రమంలో ఈయనతోపాటు,డిసిఒ ఎన్.శ్రీనివాస్ రావు,ఎంఆర్ఒ శేఖర్,మాక్లూర్ పిఎసిఎస్ అధ్యక్షులు బూరోళ్ల అశోక్, ఎఎంసి డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,సొసైటీ సెక్రెట్రీ ప్రవీణ్ కుమార్,క్లస్టర్ అధికారిని స్వప్న, పిసిసి సెంటర్ల ఇంచార్జ్ సిబ్బంది, రైతులు ఉన్నారు.

ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లించండి

జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

2024 - 25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ విద్యార్థుల వార్షిక పరీక్షల ఫీజు చెల్లింపు దీనిని ఇంటర్ బోర్డు ప్రకటించిందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరు కాబోయే విద్యార్థులు ఈ నెల 26వ తేదీ వరకు పరీక్షల ఫీజులు చెల్లించవచ్చన్నారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు పరీక్షల విభాగం నిర్ణయం మేరకు ఆయా గ్రూపుల విద్యార్థుల పరీక్ష ఫీజులను ఆన్లైన్లో నిక్షిప్తం చేయడం జరిగిందని ఆ మేరకు విద్యార్థులు ఫీజులను ఆయా కళాశాలలలో ప్రిన్సిపాల్ ద్వారా చెల్లించవచ్చని తెలియజేశారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల, కేజీబీవీ, ఇతర అన్ని రకాల రెసిడెన్షియల్ విద్యార్థులు ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజులను ఈ నెల 26వ తేదీ లోపల ఎలాంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించవచ్చని ఆయన పేర్కొన్నారు. రూ.100 అపరాధ రుసుము మొదలుకొని రూ.2 వేల అపరాధ రుసుముతో డిసెంబర్ 27వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం వార్షిక పరీక్షకు ఒకేషనల్ విద్యార్థులకు రూ.750, ఆర్ట్స్ కోర్సులకు రూ.520లు, సైన్స్ విద్యార్థులకు రూ.750ల చొప్పున ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మొదటి సంవత్సరంలో ఫెయిల్ అయిన సప్లిమెంటరీ విద్యార్థులు అదనంగా మరో రూ.520లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. మొదటి సంవత్సరం ప్రాక్టికల్ ఫెయిల్ అయిన వారు మరో రూ.250లు చెల్లించాల్సి ఉంటుందని ఆయన వివరించారు.

ఆర్టీసీ కాలనిలో ఆయుర్వేదవైద్యశిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

ఆర్టీసీ కాలానిలో ఆయుర్వేద వైద్యశిబిరం బుధవారం నిర్వహించారు. కల్లడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి ఆర్టీసీ కాలనిలో, డాక్టర్ రామ కృష్ణ, ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా 80 మందికి మోకాళ్ళనొప్పులు, శ్వాశకోశ వ్యాధులు,అనేక రకాలైన దీర్ఘకాళిక వ్యాదులకు చికిత్స చేసి, మందులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఈయనతో పాటు ఫార్మాసిస్ట్ నీరజ, మహేష్, విస్తీర్ణధికారి ప్రవీణ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

సీతాయిపేట్ లో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త-నిజామాబాద్ సిటీ ధర్పల్లి

దర్పల్లి మండలం సీతాయిపేట్ లో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం పరిశీలించారు. రైతుల నుండి ధాన్యం సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించి, కేంద్రం నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో సన్నరకం, దొడ్డురకం ధాన్యాన్ని సేకరించారు, ట్రక్ షీట్స్ వచ్చాయా, బిల్ టాగ్ అయ్యిందా, కొత్త గన్నీ బ్యాగులు అందాయా అని ఆరా తీశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను ఓపీఎంఎస్ తో పాటు లోకల్ యాప్ లోనూ నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.

రైతుల సౌకర్యార్థం 629 కేంద్రాలు..కలెక్టర్..

ఈ సందర్భంగా కలెక్టర్ తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ., రైతుల సౌకర్యార్థం జిల్లా వ్యాప్తంగా 629 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈసారి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం సేకరణకై వేర్వేరుగా కేంద్రాలను అందుబాటులో ఉంచామని వివరించారు. కనీస మద్దతు ధరతో పాటు సన్న ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ అందజేయనున్నదని, ఈ మేరకు ఓపీఎంఎస్ తో పాటు ఆన్లైన్ లో లోకల్ యాప్ లో వివరాలు నమోదు చేయిస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేశామని అన్నారు. అన్ని కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచామని, లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరుగుతోందని తెలిపారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

2024 సంవత్సరానికి ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డులకు నామినేషన్ల ఆహ్వానం

జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త-నిజామాబాద్ సిటీ

ప్రజాస్వామ్యంలో ఓటు విలువ, ఓటు హక్కు వినియోగించుకోవడం పై 2024 సంవత్సరంలో ఓటర్లకు అవగాహన పెంపొందించి చైతన్య పరచడానికి కృషి చేసిన ఉత్తమ ప్రచారానికి సంబంధించి, భారత ఎన్నికల సంఘం మీడియా అవార్డులను ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. మీడియా హౌస్ ల నుంచి 2024 సంవత్సరానికి ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్స్ ను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డులు నాలుగు విభాగాల్లో ఉన్నాయని, ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్లైన్ సోషల్ మీడియాకు ఒక్కొక్కటి చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు.ఓటరు హక్కులపై అవగాహన పెంపొందించడం, ఎలక్షన్ టెక్నాలజీ అంశాలను ప్రచారం చేయడం వంటి అంశాల్లో ప్రాముఖ్యతను చూపిన మీడియా సంస్థలను గుర్తించడం ఈ అవార్డుల ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ అవార్డులను జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, 2025 జనవరి 25వ తేదీన అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రచార నాణ్యత, ఖచ్చితత్వం, ప్రజా పరిజ్ఞానం, ఓటర్లకు సరైన సమాచారాన్ని అందించడం, ప్రత్యేక కథనాలు, చర్చలు వంటి అంశాల ఆధారంగా ఈ అవార్డులను నిర్ణయిస్తారని, ప్రతి విభాగంలో పాల్గొనే సంస్థలు తమ ప్రచారం సారాంశం, ప్రచురణ లేదా ప్రసారం యొక్క వార్త ఇతర సంబంధిత ప్రచార కార్యకలాపాలతో సహా నిజ ప్రతులను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.డిసెంబర్ 10వ తేదీ (10.12.2024)లోగా తమసిఫార్సును రాజేష్ కుమార్ సింగ్, అండర్ సెక్రటరీ (కమ్యూనికేషన్), ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, నిర్వచన్ సదన్, అశోక రోడ్, న్యూ ఢిల్లీ,110001 చిరునామాకు పంపాలని సూచించారు. ఈ-మెయిల్ ద్వారా %media-division@eci.gov.in కు పంపవచ్చని, హిందీ లేదా ఇంగ్లీష్ కాకుండా ఇతర భాషలలో ఉన్నట్లైతేఆంగ్ల అనువాదాన్ని కూడా జతపరచాలని కలెక్టర్ తెలిపారు.ఆలెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) ప్రకటించిన 2024 ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు గాను క్రింది చూపిన నిబంధనలు, షరతులు వర్తిస్తాయని అన్నారు. ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్లైన్/సోషల్ మీడియా విభాగాల్లో అవార్డులు అందిస్తారని, ప్రతి విభాగంలో ఉన్నత ప్రమాణాలు, ప్రసార సమయం, సామర్థ్యం, ప్రజలపై చూపిన ప్రభావం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటారని తెలిపారు.ప్రింట్ మీడియా ప్రచురించిన వ్యాసాల సంఖ్య, ఆర్టికల్స్ ప్రచురించిన ప్రింట్ ఏరియా స్క్వేర్ సెంటీమీటర్లు, మరియు పాఠకులలో అవగాహన కల్పించేందుకు చేసిన కార్యక్రమాల సమాచారాన్ని పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్ లింక్/ఫుల్ సైజ్ ఫోటో కాపీ/ న్యూస్ పేపర్ ప్రింట్ కాపీ/ఆర్టికల్స్ సమర్పించాలని తెలిపారు. టెలివిజన్, రేడియో ఎంట్రీలకు ప్రసారమైన కార్యక్రమం యొక్క వ్యవధి, ఫ్రీక్వెన్సీ, మొత్తం ప్రసార సమయం వివరాలను సిడి, డివిడి, లేదా పెన్ డ్రైవ్ ద్వారా సమర్పించాలని తెలిపారు.ఆఆన్లైన్/సోషల్ మీడియా పోస్ట్లు, బ్లాగ్లు, ట్వీట్లు, లేదా ఇతర సోషల్ మీడియా ప్రచారాల సమీక్షను, మరియు వాటి ప్రభావం వివరాలతో పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్ లింక్/ ఆన్లైన్ యాక్టివిటీ వివరాలు సమర్పించాలని సూచించారు.2024 సంవత్సరం లోనే ప్రసారం, ప్రచురణ లేదా ఆన్లైన్లో పోస్టు చేయబడాలని, ఇతర భాషలలో సమర్పించినట్లైతే ఆంగ్ల అనువాదం తప్పనిసరి అని తెలిపారు. ప్రతి ఎంట్రీకి సంస్థ పేరు, చిరునామా, టెలిఫోన్, ఫ్యాక్స్ నంబర్లు, ఈ-మెయిల్, తదితర పూర్తి వివరాలతో 10 డిసెంబర్ 2024 లోగా పంపాలని పేర్కొన్నారు.ఆప్రతి ఎంట్రీని ప్రచారం నాణ్యత, సరికొత్త ప్రచార పద్ధతులు,ఆప్రజలపై సాధించిన ప్రభావం వంటి అంశాల ఆధారంగా ఆమోదిస్తారని కలెక్టర్ తెలిపారు.

రాహుల్ గాంధీ పొలిటీషియనే కాదు : సీతక్క

రాహుల్ గాంధీ పొలిటీషియనే కాదు, ఆయన ఒక వారియర్, గొప్ప రిఫార్మర్ అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనసూయ సీతక్క కొనియాడారు. రాహుల్ గాంధీ సామాజిక విప్లవ కారుడు, గొప్ప ఉద్యమ కారుడుగా ఆమె అభివర్ణించారు. మహరాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఉన్న మంత్రి సీతక్క బుధవారం వీడియో సందేశం ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. కులగణనలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. నేటి నుంచి ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఊరూరా ఉత్సవంగా, ఉద్యమంగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని చెప్పారు. దేశ వ్యాప్తంగా కుల గణన జరిగితే అట్టడుగు వర్గాలకు, అభివృద్ధికి దూరంగా ఉన్న కులాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కులగణన జరగాలని ఎంతో కాలంగా పోరాటం చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ప్రజల పక్షాన నిలిచి ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణలో కులగణన మొదలు పెట్టారని తెలిపారు. దేశంలో కుల గణనకు తొలి అడుగు తెలంగాణలోనే పడిందన్న సీతక్క ఎక్స్ రే లాగా కుల గణన జరిగితే ప్రజల స్థితిగతులు తెలుస్తాయని అన్నారు. తెలంగాణలో కులగణన ప్రక్రియను ప్రారంభించిన సిఎం, సహచర మంత్రులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. కుల గణనలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ సమగ్ర వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల వివరాలు తెలిసినప్పుడే అన్ని రంగాల్లో అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 06-11-2024

ఉద్యోగుల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తా

సీనియర్ నాయకులు, ఉద్యోగ సంఘాలు సహకరించాలి

టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లాలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగుల శ్రేయస్సునే లక్ష్యంగా తీసుకొని తన వంతు బాధ్యతగా పనిచేస్తానని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన టిఎన్జీవోస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్ లో నూతనంగా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తనపై ఉన్న నమ్మకంతో కేంద్ర రాష్ట్ర బాధ్యులు ఇచ్చిన ఈ బాధ్యతలను శిరసావహిస్తూ జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా మంత్రుల సమన్వయంతో ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానన్నారు. చిన్న వయసులోనే జిల్లా బాధ్యతలను అప్పగించినందుకు వయసుతోపాటు అనుభవం చాలా చిన్నదని, సీనియర్ నాయకులు, ఉద్యోగులు ఉద్యోగ సంఘాల అంతా సహకరించాలని కోరారు. ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా సంప్రదించి సమస్యలను పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. అంతేకాకుండా ఇతర ఎటువంటి వ్యాపకాలు లేకుండా కేవలం ఉద్యోగుల సంక్షేమం కోసమే అహర్నిశలు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. టీఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ హుసేని ఆశీర్వాదంతో టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా నూతన అధ్యక్షునిగా కో ఆప్షన్ పద్ధతిన ఎన్నుకోబడి పదవీ బాధ్యతలు చేపడుతున్న నాశెట్టి సుమన్ కుమార్ ను టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా సంఘం పక్షాన శాలువాతో ఘనంగా సన్మానించి పూలమాలతో సత్కరించారు. అదేవిధంగా అధ్యక్ష స్థానంలో ఉన్న కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. డిజిఓ జిల్లా అధ్యక్షుడు, టిఎన్జీవో మాజీ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవో కేంద్ర బాధ్యులు గైని గంగారం, పోల శ్రీనివాస్, మచ్చకూరి సతీష్, జిల్లా సహాధ్యక్షుడు పెద్దోళ్ల నాగరాజు, సలహాదారులు ఆకుల ప్రసాద్, టీఎన్జీవో వివిధ యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, క్లాస్ ఫోర్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, వివిధ శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, వివిధ శాఖల ఉద్యోగులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

రేపు ట్రస్మా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ఈగ శ్యాంసుందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 8న ట్రస్మా అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఈగ శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కేంద్రంలోని కులానికి చౌరస్తాలో గల వంశీ ఇంటర్నేషనల్ హోటల్ లో నిర్వహించనున్నామన్నారు. ఇందులో భాగంగా ముందుగా మార్నింగ్ సెషన్ లో సర్వసభ్య సమావేశం నిర్వహించి పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలపై, భవిష్యత్ కార్యచరణ పై చర్చించనున్నామన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన విరామం అనంతరం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర ట్రస్మా గౌరవ అధ్యక్షుడు కందల పాపి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని పాఠశాల యజమాన్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సత్యనారాయణ రెడ్డి, దిగంబర్ రావు, రాఘవేంద్ర, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, బోధన్ డివిజన్ బాధ్యుడు కొడాలి కిషోర్, ప్రవీణ్ కుమార్, రఘు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జూడో పోటీలో గుండారం విద్యార్థినులకు మెడల్స్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి జూడో ఛాంపియన్షిప్ పోటీలలో గుండారం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు మెడల్స్ సాధించారు. ఇటీవల వరంగల్ లో నిర్వహించిన 68వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 జూడో పోటీల్లో గుడారం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థినులకు రెండు బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఇద్దరు విద్యార్థినులను ప్రధానోపాధ్యాయులు బి. అమర్ నాథ్ అభినందించారు. ఇందులో భాగంగా 10వ తరగతి చదువుతున్న ఎమ్. అంజలి 70 కిలోల లోపు విభాగంలో, యు. గాయత్రి 70 కిలోల పై విభాగంలో మూడవ స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణను ఇచ్చి క్రీడల్లో వారిని తీర్చిదిద్దుతున్న ఫిజికల్ డైరెక్టర్ అనితను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా నగర కార్యదర్శి సుధాకర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భూమి కోసం భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం, కార్మిక వర్గ హక్కుల కోసం, సామ్యవాద స్థాపన లక్ష్యంతో పోరాడి అసువులు బాసిన అమర వీరులకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో విప్లవ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ నగర కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ.భారత కమ్యూనిస్టు ఉద్యమం త్యాగాలతో పునీతమైందన్నారు. వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటంలో, గోదావరి లోయ పోరాటంలో పీడిత ప్రజల విముక్తి కోసం ఎంతోమంది పోరాట యోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. ముఖ్యంగా ప్రజాపంథా కోసం జీవితాలను త్యాగంచేసి పోరాడిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్, డివి కృష్ణ, పోట్ల రామ నరసయ్య, నీలం రామచంద్రయ్య, రాయల చంద్రశేఖర్, దొరన్న, లింగన్న, ఎల్లన్న, సావలం సాయిలన్న, జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, వేములపల్లి కిరణ్ కుమార్ లాంటి వారు ఎందరో అమరులయ్యారన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో ప్రజలను వర్గ పోరాటాలలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మన దేశం పెట్టుబడిదారు దేశంగా మారిందన్నారు. ప్రజా ఉద్యమాల మీద, ప్రజాస్వామిక హక్కుల మీద రాజ్యం దాడి చేస్తున్నదన్నారు. ప్రభుత్వాల నియంతృత్వ, ఫాసిస్టు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి, పోరాటాల వైపు పయనింప చేయాలన్నారు. అదే అమరవీరులకు నిజమైన నివాళి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే. రాజేశ్వర్, కిరణ్, గంగాధర్, లక్ష్మి, శివకుమార్, నాగరాజు, శంకరయ్య, నవీన్, సుశీల, గోవర్ధన్, ఆనంద్, ప్రవీణ్, ప్రశాంత్, శారద తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు..

ఇవ్వకుంటే ఎలా బతకాలి.. మాట తప్పినందుకే పోరాటం

మల్టీ పర్పస్ విధానం రద్దు చేయకుంటే సమ్మెకు సిద్ధమే

సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు ఇవ్వని పక్షంలో వారు ఎలా జీవిస్తారని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. నిజామాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ధర్నా చౌక్ లో ఒకరోజు దీక్ష, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. దీక్షను సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి జంగం గంగాధర్ కు పూలమాలవేసి దీక్షను ప్రారంభించారు. అనంతరం దీక్షను ఉద్దేశించి నూర్జహాన్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి జంగం గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. కార్మికులను పర్మినెంట్ చేస్తామని, కనీస వేతనం రూ.26 వేలు ఇస్తామని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తాం అని అనేక హామీలు ఇవ్వడమే కాకుండా కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో కూడా పెట్టారని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటై దాదాపు సంవత్సరం కావస్తున్నప్పటికి నేటి వరకు ఒక్క హామీ కూడా అమలు చేయలేదని అన్నారు. హామీల అమలుకోసం మంత్రి సీతక్క, కమీషనర్ అనితా రామచంద్రన్ లను అనేక సార్లు కలిసి విన్నవించినా ఏదో ఒక సమాధానం చెప్పి దాటవేస్తున్నారని అన్నారు. సమస్యలను పరిష్కారం చేయకపోగా, పని భారాన్ని మరింతగా పెంచుతున్నారని అన్నారు. ఆదివారాలు, పండుగ సెలవులు కూడా లేకుండా బానిస చాకిరీ చేయించుకుంటున్నారని అన్నారు. ఈ కాలంలో అనేక ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోయారని, ఒక్కరికీ కూడా ఒక్క రూపాయి నష్ట పరిహారం ఇవ్వలేదని అన్నారు. నెలల తరబడి వేతనాలను పెండింగ్ లో పెట్టారని అన్నారు. గ్రామ పంచాయతీ లలో పంప్ మెకానిక్ లుగా పని చేస్తున్న వారిని మిషన్ భగీరథకి మార్పు చేసి ట్రైనింగ్ లు ఇచ్చి విలేజ్ వాటర్ అసిస్టెంట్లుగా పేరు పెట్టి వారితో పని చేయిస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు పని చేసిన సీనియారిటీ మొత్తం కోల్పోయే ప్రమాదం

ఏర్పడిందని అన్నారు. గడచిన పదకొండు నెలల కాలంలో ముఖ్యమంత్రి మొదలు మంత్రి, కమీషనర్ తదితర అధికారులకు సమస్యల గురించి మొర పెట్టుకున్నా పరిష్కరించలేదని అన్నారు. మండల కార్యాలయం ముందు ధర్నాలు, దీక్షలు చేశామని, కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు, హైద్రాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా చేసినా ప్రభుత్వం నుంచి ఏమాత్రం స్పందన లేదన్నారు. ఇప్పటికైనా కార్మికుల తక్షణ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరవధిక సమ్మె కి సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఆరోగ్య మిత్రాలు సమ్మె చేసి వేతనాలు పెంచుకున్నారని అన్నారు. వీరి స్ఫూర్తి తీసుకుని నేటి తరం పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నన్నే సాబ్, యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సాగర్, జిల్లా నాయకులు పద్మ, రేఖ, పోశెట్టి, ఫసియోదిన్, లాలు, గంగారం, సాయిలు, లక్ష్మి, భూమయ్య, అనిత, సాయమ్మ, పద్మారావు, రాములు పాల్గొన్నారు.

బీచ్ వాలీబాల్‌లో మగ్గిడి విద్యార్థులకు ఛాంపియన్షిప్

రాష్ట్రస్థాయికి రిషిప్రియ, హిమప్రియ, విజ్ఞత ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జిల్లా స్థాయి బీచ్ వాలీబాల్ టోర్నమెంట్ లో మగ్గిడి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు చాంపియన్షిప్ సాధించారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మధు తెలిపారు. ఇటీవల కలిగోట్ జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించిన అండర్ 17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బీచ్ వాలీబాల్ జిల్లా స్థాయి టోర్నమెంట్ లో మగ్గిడి పాఠశాల విద్యార్థులు రిషి ప్రియ, హిమప్రియ, విజ్ఞత అద్భుత ప్రతిభ ప్రదర్శించి ఛాంపియన్షిప్ ట్రోఫీని సొంతం చేసుకున్నారు. అంతేకాకుండా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలిగోడు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తమా చారి విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా మగ్గిడి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు హరిత విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

ఉచితంగా రైతులకు పొద్దు తిరుగుడు విత్తనాల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలం హెగ్డోలి గ్రామంలో హెగ్డోలి క్లస్టర్ పరిధిలో ఉన్న రైతు వేదిక లో జాతీయ ఆహార భద్రత పథకం కింద బుధవారం పొద్దుతిరుగుడు విత్తనాలు ఉచితం గా రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పిటీసీ పుప్పాల శంకర్ , ఏఎంసి చైర్మన్ గైక్వాడ్ హన్మంతు ,మండల ఎఒ శ్రీనివాస్ రావు , క్లస్టర్ ఇంచార్జీ శంకర్ ,ఎఇఒ సుప్రియ , రైతులు అర్జున్, శంకర్, నాగరాజు, తదితరులు, పాల్గొన్నారు.

మదన్ పల్లి, ఒద్దడ్ పల్లి గ్రామాలలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

ఒదడపల్లి, మదన్ పల్లి గ్రామాలలో,పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. పశు వైద్య మరియ పశు వర్ధక ఆధ్వర్యంలో మాక్లూర్ మండల మామిడి గ్రామంలో ,మండల పశు వైద్యకారులు డాక్టర్ కిరణ్ దేశ్ పాండే,మరియు ఉమమాసాహెర్ లు, పశువులకు, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటూ నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భముగా పశు లుకలిగిన రైతులకు, ఈ టీకాలపై అవగాహనకల్పించి, పలు సూచనలు చేశారు.పశువులకు ఈ వ్యాది సోకేతే,, పశువులపాల ఉత్పత్తి, పునరోత్పత్తి తగ్గుతుందని పాడి రైతులకు తెలియజేశారు. కార్యక్రమములో వీరితోపాటు హమ్మద్ పాషా వి ఏ,టి.వినిత వియల్ఒ,ఆర్.కల్యాణి టీవీఓ.ఆఫీస్ సబార్డెన్స్ గంగాధర్,శ్యామల,మహేశ్వరీ, పుష్ప,గొపాలమిత్ర సుదీర్, సలీమ్,పాడిపెంపకం దారులు పాల్గొన్నారు.

కొల్లూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం పోతం కాల్ మండలం కొల్లూరు గ్రామంలో బుధవారం దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైతులు ధాన్యం మందిస్తే సరైన ధర కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సంపత్, రైతులు హరికాంత్, జగన్, దిగంబర్, తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (07-11-2024)MAD_times of varha main (13-2).qxd 11/7/2024 6:31 AM Page 4

పేద విద్యార్థిపై పాల వ్యాపారి దాడి ..

కుటుంబానికి ఆసరాగా ఉండటం తప్పా

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పేదరికంతో బాధపడుతున్న కుటుంబానికి చేదోడువాదోడుగా ఉండాలనే తలంపుతో ఒకవైపు పని చేసుకుంటూ, మరోవైపు చదువుకుంటూ, కుటుంబానికి అండగా ఉంటున్న పేద విద్యార్థిపై, తన పాల వ్యాపారానికి దెబ్బ కొడుతున్నాడనే ఆరోపణతో సదరు విద్యార్థిపై పట్టణానికి చెందిన మరొక ప్రముఖ పాల వ్యాపారి దాడి చేసిన సంఘటన పట్టణంలో కల కలం సృష్టించింది. గత 20 రోజుల క్రితం సంఘటన జరిగిన ప్పటికీ కాస్తా ఆలస్యంగా సోషల్ మీడియా వేదికగా విషయం బయటికి రావడంతో పట్టణంలో సర్వత్ర చర్చ జరుగుతుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, పట్టణంలోని శాంతినగర్ గ్యారేజ్ లైన్ లో అద్దెకుంటూ, కూలిపని చేసుకుంటూ జీవనం కొనసాగించే కట్ట రాజు, సుమలత లకు ఇరువురు కుమారులు. రెక్కాడితే కాని డొక్కాడని కుటుంబ పరి స్థితిని గమనించిన ఇరువురు కుమారులు(అభిలాష్)ఉదయం పట్టణంలో పలువురు పాల వ్యాపారుల వద్ద పాల ప్యాకెట్లు వేస్తూ (పార్ట్ టైం జాబ్) నిర్వహిస్తూ, కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండసాగారు. వారి పెద్ద కుమారుడు కట్ట అభిలాష్ ఒక్కరి వద్ద పనిచేయడం కన్నా స్వయంగా పాల ప్యాకెట్లు అమ్మకం చేస్తే మరింత ఆదాయం లభించి, కుటుంబానికి, తమ చదువుకు సైతం సౌలభ్యంగా ఉంటుందని భావించి, సొంతంగా పాల ప్యాకెట్ల అమ్మకం ప్రారంభించాడు.

ఆ ప్రారం భించిన మొదటి రోజే గతంలో అభిలాష్ పనిచేసిన పాల వ్యాపారి ముప్పిడి మల్లేష్ అభిలాష్ కు ఫోన్ చేసి తన ఏరియా లో పాల వ్యాపారం చేయవద్దని బెదిరింపులకు పాల్పడ్డాడు. మరుసటి రోజు వ్యాపారం చేస్తున్న

అభిలాష్ పై మల్లేష్ నానా దుర్భాషలాడుతూ, దాడి చేసి, కాలుతో తన్నుతూ, విచక్షర హితంగా కొడుతూ, దౌర్జన్యంగా పాల ప్యాకెట్లు లాక్కోవడమే కాకుండా అంతు చూస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. ఆ సంఘటనతో భయపడిన అభిలాష్ ఇంట్లో సైతం విషయం చెప్పకుండా కొద్ది రోజులు బయటి గ్రామానికి వెళ్లిపోయాడు. మంగళవారం సోషల్ మీడియా వేదికగా మల్లేష్ అభిలాష్ పై దాడి చేసిన వీడియో క్లిప్పింగ్ వైరల్ కావడంతో తల్లిదండ్రులకు విషయం తెలిసి, అభిలాష్ ను తీసుకువచ్చి మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ, పేదరికంతో పొట్టకూటి కోసం పని చేసుకొని బతికే తమపై దాడి చేసిన మల్లేష్ నుండి తమకు ప్రాణహాని ఉందని, అతనిపై ప్రభుత్వ అధికారులు చట్టరీత్య చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని కోరారు.

మోస్రా జడ్పిహెచ్ఎస్‌ను సందర్శించిన డీఈఓ అశోక్

గణిత శాస్త్ర బోధన, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన డీఈవో

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రభుత్వ పాఠశాలల సందర్శనను తొలిరోజే ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నిజామాబాదు జిల్లా లోని మోస్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సందర్శించారు. ఇందులో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు గణితం సబ్జెక్టు బోధించారు. అదేవిధంగా విద్యార్థుల సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తీరును పరిశీలించి విద్యార్థులకు వడ్డించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

జాతీయ స్థాయిలోనూ మెడల్ సాధించాలి

సాయి ప్రసన్నను అభినందించిన ఎమ్మెల్యే ధన్ పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయ స్థాయి టైక్వాండో పోటీలకు ఎంపికైన సాయి ప్రసన్నను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అభినందించారు. అక్టోబర్ 26, 27 తేదీలో వికారాబాద్ లో రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో బాలికల విభాగం అండర్ 29 వెయిట్ కేటగిరిలో గోల్డ్ మెడల్ సాధించిన సాయి ప్రసన్న జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బోర్గం జడ్పిహెచ్ఎస్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న సాయి ప్రసన్న ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి టైక్వాండలో ఘనవిజయం సాధించడం గర్వకారం అన్నారు. అయితే సాయి ప్రసన్న ఈనెల 7 తేదీ నుంచి 12వ తేదీ వరకు మధ్యప్రదేశ్ లోని విదిశలో జరగబోయే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయస్థాయి టైక్వాండో పోటీలకు ఎంపికైన సాయి ప్రసన్న జాతీయ స్థాయిలో కూడా మెడల్ సాధించాలని, ప్రతి పిల్లలు చదువుతోపాటు క్రీడాల్లో కూడా రాణించాలని, మన తెలంగాణకు మన జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులను టైక్వాండలో తీర్చిదిద్దుతున్న కోచ్ మనోజ్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రసన్న తండ్రి గంగాధర్ పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి పనులు

నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం

చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజల ఆకాంక్షల మేరకే అభివృద్ధి పనులు నిర్వహించడం జరుగుతుందని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకట్ స్వామి స్పష్టం చేశారు. బుధవారం ఆయన నియోజకవర్గంలోని జైపూర్ మండలం నర్వ గ్రామంలో సిసి రోడ్డు, మహిళా భవనం, అదేవిధంగా ఇందారం గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, చెన్నూరు నియోజకవర్గంలో అన్నిచోట్ల రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపడుతున్నామని, ప్రస్తుతం 60 కోట్ల రూపాయల నిధులతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని చెన్నూరు, క్యాతనపల్లి, మందమర్రి మున్సిపాలిటీలలో 100కోట్ల రూపాయలతో తాగునీటి సరఫరా కోసం పనులు నిర్వహిస్తున్నామన్నారు. అదేవిధంగా 100కోట్ల రూపాయలతో జాతీయ రహదారి. 63 కొత్త రోడ్డు విస్తీర్ణ పనులు చేపట్టడం జరిగిందని, రెండు కోట్లతో రూపాయల నిధులతో మరమ్మత్తు పనులు చేపడుతున్నామని తెలిపారు. సోమనపల్లి గ్రామంలో 125 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేట్ పాఠశాల మంజూరు చేశామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నీటి ఎద్దడిని నివారించేందుకు 100 బోర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపనే ధ్యేయంగా ఉద్యమిద్దాం

పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు

పి.డి.ఎస్.యు.ఆధ్వర్యంలో విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభ

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్

విద్యార్థి ఉద్యమంలో పనిచేస్తూ, తమ అమూల్యమైన ప్రాణాలు తృణప్రాయంగా అర్పించిన విప్లవ విద్యార్థి అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, విద్యార్థి వీరుల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థులంతా శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపన కోసం పోరాడాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు పిలుపునిచ్చారు. బుధవారం హన్మకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విప్లవ విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభ అలువాల నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ... 78 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో పాలకులు విద్యార్థులకు ఉచిత, నాణ్యమైన, సమాన విద్యను అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా కాషాయికరించి, భావిభారత పౌరుల మెదళ్లలో కుల, మత విష బీజాలు నాటుతూ, పౌరుల ప్రశ్నించే తత్వాన్ని, ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ, దేశ లౌకిక వ్యవస్థను ధ్వంసం చేస్తూ, విద్యార్థులను కుల, మతోన్మాదులుగా మార్చుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల గత మూడు సంవత్సరాల రూ.6,500 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదలపై నిర్లక్ష్యం వహిస్తూ, దళిత, గిరిజన, బడుగు, బలహీన, ముస్లిం, మైనారిటీ విద్యార్థుల ఉన్నత విద్య అవకాశాలు దూరం చేస్తూన్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు.

సభ ప్రారంభానికి ముందు విద్యార్థి ఉద్యమంలో అమరులైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ (జె.సి.ఎస్), శ్రీపాద శ్రీహరి, కోలా శంకర్, దుస్సా చేరాలు, బొమ్మ సాంబయ్య, రంగవల్లి, మారోజు వీరన్న లను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు వినయ్, హర్ష, బాలు, వంశీ, శివాజీ, కార్తీక్ లు ప్రసంగించగా నాయకులు మనోహర్, రాఘవ, రాజేష్, ప్రకాష్, వినయ్, అజయ్, సాహితి, చందన, వైష్ణవి, నందిత, భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కార్పొరేషన్ చైర్మన్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ చిత్రపటానికి రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్‌యాదవ్, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్. కార్పొరేషన్ చైర్మెన్, ఇరవత్రి అనిల్, ఫిషరీస్ చైర్మెన్ మెట్టు సాయికుమార్, జరిపాటి జైపాల్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, బుధవారం గాంధీభవన్ కార్యాలయ ఆవరణలో రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

నసురుల్లాబాద్ గ్రామంలో మద్యం అమ్మితే లక్ష జరిమాణ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం బొమందేవ్ పల్లిలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సమా వేశం నిర్వహించారు. అనేక అనర్థాలకు కారణమవుతున్న మద్యాన్ని గ్రామంలో నిషేధించాలని కొందరు గ్రామస్తులు ప్రతిపాదించగా గ్రామ పెద్దలు ఆమోదించారు. గ్రామంలో మద్యాన్ని నేటి నుంచి నిషేధిస్తున్నామని ఈ నిర్ణయాన్ని కాదని గ్రామంలో మద్యం అమ్మితే లక్ష రూపాయల జరిమానా విధిస్తామని గ్రామస్తులు తీర్మానం చేశారు.

బాన్సువాడలో 9న మెగా మెడికల్ క్యాంప్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో బిగ్ టీవీ, గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ ఫ్రెండ్స్ వారి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పి టల్ నిజాంబాద్ వారి సహకారంతో ఈ నెల 9న మెగా ఉ చితవైద్యశిబిరం నిర్వహిం చను న్నారు.బాన్సు వాడనియోజకవర్గం ప్రజల ందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఈ మెడికల్ క్యాంపులో రోగులకు చికిత్సలు చేసి ఉచితం గా మందులు పంపిణీచేయనున్నట్లునిర్వాహకులు తెలిపారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పనితీరును పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ గ్రామీణ మండలం బుడిమి గ్రామంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆకస్మికంగా తనిఖీ చేసి పని తీరును పరిశీలించారు. వరధాన్యం కొనుగోలు విధానం, తూకం చేసే పద్ధతి, ఇతర విషయాలు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగకుండా వరి ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్ కు తరలించారని ఆదేశించారు.. ఆమె వెంట బాన్సువాడ తహసీల్దార్ వరప్రసాద్, బుడి మీ సొసైటీ చైర్మన్ గంగుల గంగారం, తో పాటు వరి ధాన్యం కొనుగోలు సిబ్బంది, రైతులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

ద్వాదశ జ్యోతిర్లింగాలకు కార్తీక మాస సందర్భంగా ప్రత్యేక పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో కొలువుదీరిన ద్వాదశ జ్యోతిర్లింగాలకు కార్తీక మాసం ప్రత్యేక సందర్భాన్ని పురస్క రించుకొని బుధవారం పూజలు నిర్వహించారు. జలాభిషేకం, పుష్పాభిషేకం, పంచామృత అభి షేకం, బస్మాభిషేకం, చేపట్టారు. ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి హారతులు ఇచ్చారు. భక్తులకు అవసరమై పూజా సామాగ్రిని అయ్యప్ప అలయ కమిటీ పక్షాన ఉ చితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ ప్రతినిధులు, మహిళలు, గురుస్వాములు, శివ భక్తులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 07-11-2024

సర్వేను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో ప్రజలకు నిరంతరం తాగునీరు అందించేందుకు చేపడుతున్న అమృత్ 2.0 పథకంలో భాగంగా బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఫిల్టర్ బెడ్ నుంచి చేపట్టనున్న పైపులైను సర్వే పనులను మెగా కంపెనీ సిబ్బంది శర్వానంద్, చైతన్య, నాగరాజు, మున్సిపల్ ఏఈశ్రీకాంత్, నాయకులు నార్ల ఉదయ్లతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు.

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి మార్నింగ్ వాక్ లో పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

నియోజకవర్గంలోని ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం ఆయన పట్టణంలోని 6, 7, 10 వార్డులు వార్డుల్లో నార్లాపూర్, ఊరు రామకృష్ణాపూర్, 3వ జోన్, దొరల బంగ్లా ఏరియాలో పర్యటించి, ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లోని ప్రజలు డ్రైనేజీలు, రోడ్లు నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే రోడ్లు,డ్రైనేజీలు నిర్మాణం చేపట్టి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పట్టణంలోని అసంపూర్తిగా ఉన్న లెదర్ పార్క్ ను సందర్శించారు. ఈ సందర్భంగా లెదర్ పార్క్ భూమి మీదుగా సోలార్ ప్లాంట్ కు వెళ్లెందుకు తీసిన దారిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈసందర్భంగా లెదర్ పార్క్ భూములను ఆక్రమించుకుంటున్నారని సింగరేణి పై దళిత సంఘాల నాయకులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడంతో వెంటనే సింగరేణి అధికారుల

తో మాట్లాడి, సమస్య పరిష్కారం కృషి చేస్తానని భరోసా కల్పించారు. లెదర్ పార్క్ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు చేపట్టాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. లెదర్ పార్క్ చుట్టూ ప్రహరీ నిర్మాణానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. లెదర్ పార్క్ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, నిధులు మంజూరు చేయించి, త్వరలోనే ప్రారంభించి, నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాక కోసం ఆడబిడ్డల ఎదురుచూపులు

లబ్ధిదారులకు అందని కల్యాణ లక్ష్మి చెక్కులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా ఆడబిడ్డలకు వివాహ కానుకగా ఇస్తానన్న తులం బంగారం విషయం దేవుడెరుగునని, లబ్ధిదారులకు వచ్చిన కళ్యాణలక్ష్మి చెక్కులను రెవెన్యూ అధికారులు అందించకపోవడంతో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి రాక కోసం ఆడబిడ్డల ఎదురు చూస్తున్నారని వార్తలు ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దాదాపు 15 రోజుల క్రితం కళ్యాణ లక్ష్మి చెక్కులు మండల తహశీల్దార్ కార్యాలయానికి వచ్చినప్పటికీ, ప్రతి రోజు పదుల సంఖ్యలో బాధితులు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఎమ్మెల్యే కార్యక్రమం ఇప్పుడు ఇక్కడ నిర్వహించే లబ్ధిదారులకు చెక్కులు అందిస్తామని చెప్పడం బాధాకరమని తెలిపారు. గత కొన్ని నెలల నుండి ఎదురుచూస్తున్న, చెక్కులు వచ్చిన, తహశీల్దార్ కార్యాలయంలో పెట్టుకొని, ఎమ్మెల్యే కార్యక్రమం కోసం వేచి చూడడం సబబు కాదని తెలిపారు. ప్రభుత్వ అధికారులు అధికార పార్టీ జపం పాటించరాదని, వెంటనే కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వర్ధన్నపేట మున్సిపాలిటీ కమీషనర్‌గా ఇ.సుధీర్ కుమార్

శుభాకాంక్షలు తెలిపిన మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వర్ధన్నపేట మున్సిపాలిటీ నూతన కమీషనర్ గా ఇ.సుధీర్ కుమార్ బుధవారం భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ, వార్డు కౌన్సిలర్లు కమీషనర్ సుధీర్ కుమార్ కు పూల బొకే అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, మంచాల రామకృష్ణ, తుమ్మల రవీందర్, తోటకూరి రాజమణి, బిజెపి పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి సత్యం, మాజీ కోఆప్షన్ నెంబర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వర్ధన్నపేట మండల అధ్యక్షుడు అన్వర్, నాయకులు బిక్షపతి, శ్రీనివాస్, దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కోలిండియా పోటీలో సత్తా చాటాలి

సింగరేణి ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

సింగరేణి కార్మిక క్రీడాకారులు కోలిండియా స్థాయిలో జరిగే క్రీడా పోటీలో పాల్గొని, సత్తా చాటి,కోలిండియాలో సింగరేణి ఖ్యాతిని చాటాలని సింగరేణి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ కోరారు. బుధవారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన కంపెనీ స్థాయి ఫుట్ బాల్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓడిన వారు కుంగిపోకుండా, క్రీడల్లో మెలకువలు పాటించి, విజయం సాధించాలని సూచించారు. కార్మిక క్రీడాకారులు కంపెనీ స్థాయి ఆటల పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ఏరియాకు సింగరేణి సంస్థకు పేరు తీసుకు రావాలని కోరారు. అనంతరం రెండు రోజుల పాటు నిర్వహించిన ఫుట్ బాల్ పోటీల్లో శ్రీరాంపూర్ ఏరియా జట్టు విజయం సాధించగా , రన్నరప్ గా రామగుండం1,2 ఏరియా జట్టులు నిలిచాయి. గెలుపొందిన,రన్నర్ గా నిలిచిన జుట్టు క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. విన్నర్స్ గా గెలిచిన శ్రీరాంపూర్ ఏరియా క్రీడాకారులను అభినందించి, కోల్ ఇండియా స్థాయిలో సింగరేణికి మంచి పేరును తీసుకురావాలని

ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి ఎండి అక్బర్ అలీ,నాయకులు దాగం మల్లేష్, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షులు రమేష్, డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ గౌరవ కార్యదర్శి కార్తీక్, స్పోర్ట్స్ సూపర్వైజర్ కార్పొరేట్ పాస్టెట్ , స్పోర్ట్స్ సూపర్వైజర్లు జాన్ వెస్లీ, సిహెచ్ అశోక్, హెచ్ రమేష్,పి శ్రీనివాస్,నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ కృష్ణ,జనరల్ కెప్టెన్ సాక శ్రీనివాస్,అన్ని ఏరియాల క్రీడాకారులు,అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని సాయి కుంట ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ గురై 12 మంది విద్యార్థినీలు అస్వస్థతకు గురయ్యారు. ఉదయం అల్పాహారం సేవించి, పాఠశాలకు వెళ్లిన పదవ తరగతి చదువుతున్న 12 మంది విద్యార్థినీలు సుమారు 11 గంటల ప్రాంతంలో వాంతులు చేసుకోవడంతో, పాఠశాల ఉపాధ్యాయులు హాస్టల్ వార్డెన్ కు సమాచారం అందించి హుటాహుటిన వారిని వైద్య సహాయ నిమిత్తం మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ప్రభుత్వ వైద్యాధికారులు తెలిపారు. అస్వస్థతకు గురైనా విద్యార్థినీలను జిల్లా కలెక్టర్ కుమారి దీపక్, మంచిర్యాల ఏసిపి ప్రకాశ్ లు పరామర్శించి, సంఘటన సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, సమగ్ర దర్యాప్తు నిర్వహించి, బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అధికారుల నిర్లక్ష్యం మూలంగానే ఇటువంటి సంఘటనలు

కాగా రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే తరచుగా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని పలు విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. వసతి గృహాలలో పారిశుద్ధ్యం లోపించడం, వంటశాలలు సైతం అపరిశుభ్రంగా ఉండటం, నాణ్యతలేని సరుకులను సరఫరా చేయడంతో ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. అదేవిధంగా ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లోపంతో సైతం ఇలాంటి సంఘటనలకు కారణమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి సంఘటనలు జరిగినప్పుడే కాకుండా తరచుగా వసతి గృహాలను తనిఖీ చేసి, వసతి గృహాల్లో నెలకొన్న లోపాలను సరిచేసి, సమస్యలు పరిష్కరించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు.

ఉపేందర్ గౌడ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వివేక్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఉపేందర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం పట్టణ పర్యటన భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, ఉపేందర్ గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలో సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తుంగతుర్తి ఏఎస్ఐ భగవాన్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళ ఆగడాలు రోజురోజుకు మిగిలిపోతున్నాయని వారి నుండి తప్పించుకోవాలంటే ఫోన్లో వచ్చే మెసేజ్లను ఓపెన్ చేయకూడదు మరియు మీరు ఫోన్ గెలుచుకున్నారు బహుమతులు గెలుచుకున్నారు అని చెప్పి ఓటిపి అడుగుతారు ఎలాంటి ఓటీపీ లు చెప్పకూడదు. అలా చెబితే నీ అకౌంట్ లో ఉన్న డబ్బులు మాయం అవుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. అనవసరంగా అత్యాశకు పోయి సైబర్ నెరగాల బారిన పడవద్దని సూచించారు. ఆన్లైన్లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని డబ్బులు ఫ్రీగా వస్తున్నాయంటే దాని వెనకాల ఏదో ఒక మోసపూరితమైన కుట్ర దాగిఉందని గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భగవాన్,రాంబాబు, సతీష్, బుచ్చిరాములు, సైదులు, పాల్గొన్నారు..

రోడ్డుపనులు పరిశీలించిన పిఆర్‌డిఈ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామం నుండి తిరుమలాపురం మీదగా తిమ్మినేని పాలెం వెళ్లే రోడ్డు పనులను పి ఆర్ డి ఈ కుతంబాక శ్రీనివాస్ పరిశీలించినారు .పనులు నిర్వహించే కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేసినారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, గ్రామ పెద్దలు నన్నకఅప్పారావు, అంబటి ప్రసాద్ ,ఎల్లంపల్లి సీతారామయ్య, ఆలస్యం బ్రహ్మం, జంగిలి శ్రీను, కాంట్రాక్టర్లు అశోక్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలంలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

15కోట్లతో బోనకల్ గ్రామం నుండి రాయనపేట వరకు 9 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ పనులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, అన్ఆర్థిక ప్రణాళిక,విద్యుత్ శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క గురువారం సాయంత్రం 6 గంటలకు బోనకల్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 07-11-2024

సైబర్ జాగృత దివస్ ద్వారా
సీనియర్ సిటిజన్స్‌ను చైతన్యం చేయాలి

1930 ద్వారా కూడా సైబర్ క్రైమ్ రిపోర్ట్ చేయవచ్చు

అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) కోటేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

సైబర్ జాగృత దివస్ కార్యక్రమం ద్వారా సీనియర్ సిటిజన్ లను మరింత చైతన్యం చేయాలని అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) కోటేశ్వరరావు వెల్లడించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ హైదరాబాద్ వారి ఆదేశాను సారంగా నిజామాబాద్ ఇంచార్జీపోలీస్ కమీషనర్ సింధూశర్మ సూచనల మేరకు నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సైబర్ జాగృత దివాస్ లో భాగంగా సీనియర్ సిటిజన్స్ ను చైతన్య పరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) కోటేశ్వరరావు మాట్లాడుతూ సాంకేతిక వినియోగం ఎక్కువ కావడం వల్ల సైబర్ నేరాల సంఖ్య అదే స్థాయిలో పెరిగి పోయిందని, సైబర్ నేరాలకు చెక్ పెట్టడం, సీనియర్ సిటిజన్ కు సమర్ధవంతంగా సేవలందించడం లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని చెప్పారు. సాంకేతిక పద్ధతులకు తగ్గట్టుగా దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్

క్రైమ్ యూనిట్ల అవశ్యకత చాలా ఉన్నదని, ఇందు కోసమే పోలీస్ శాఖ ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించి 1930 ద్వారా కూడా సైబర్ క్రైమ్ రిపోర్ట్ చేయవచ్చని, ప్రధానంగా భాదితులు డబ్బులు పోయిన వెంటనే ఫిర్యాదు చేయడానికి ముందుకు రావాలని సూచించారు. మోసపూరిత లావాదేవీలు జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే వాటిని తక్షణం నిలిపి వేసి సంబంధిత వారి ఖాతాను ఫ్రీజ్ చేసే విధంగా చూడవచ్చన్నారు. సైబర్ నేరాల కేసుల్లో పూర్తి స్థాయి ఆధారాలను సేకరించి నేరస్థులను గుర్తించడం జరుగుతుందని, వారికి శిక్ష పడేలా చేయడం తద్వారా భాధితులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్ కు డిజిటల్ అరెస్టు స్కామ్స్, ఇన్వేస్టుమెంటు (స్టాక్) ఫ్రాడ్స్, ఇంపర్సొనేషన్ (వేషదారణ) ఫ్రాడ్స్ మొదలగు వాటి పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రజలకు అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో సైబర్ క్రైమ్ పోలీసులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆహ్వానితులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎ.సి.పి వై. వెంకటేశ్వర రావు, నిజామాబాద్ ఎ.సి.పి రాజా వెంకట్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, నిజామాబాద్ సీనియర్ సిటిజన్ ఫారం అధ్యక్షుడు, సీనియర్ సిటిజన్స్, పోలీస్ కార్యాలయం సిబ్బంది, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

చదరంగం క్రీడపై మక్కువ పెంచుకోవాలి

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన చెస్ క్రీడాకారులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం కలుగుతుండగా, కేవలం మేదస్సుకు పదును పెట్టే క్రీడా చదరంగం మాత్రమేనని, విద్యార్థులు చదరంగం క్రీడపై మక్కువ పెంచుకోవాలని మాజీ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు తెలిపారు. నల్లుల శివ సౌజన్యంతో మంగళవారం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్, జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్- 14, 17 బాల బాలికలకు నిర్వహించిన జోనల్ స్థాయి చెస్ పోటీలకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) కార్యదర్శి సిహెచ్ ఫణిరాజ్, రాష్ట్ర చదరంగం అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎండి సిరాజ్ ఉర్ రెహమాన్ లు ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించగా, ఈ పోటీల్లో గెలుపొంది, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు జిల్లా జడ్పీ మాజీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఓదెలు హాజరై, క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈపోటీలకు నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల్, ఆసిఫాబాద్ జిల్లాల నుండి ఎంపికైన 80 మంది చెస్ క్రీడాకారులు జోనల్ స్థాయి టోర్నమెంట్ లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో

అండర్-14 బాలికలు డి శ్రీహర్షిని, ఎం తరుణి,అఫియా కాతూన్, ఏ అద్విత, కే అలేఖ్య, అండర్ -14 బాలుర విభాగంలో బి అవినాష్, ఎం భువనరిషి, యు అశ్విత్, ఎం యువన చారి, బి ప్రీతం రాజ్, అండర్- 17 బాలికల విభాగంలో డి దివ్య, రక్షితేతన్, ఎం సుప్రియ, జె రాజహంస, ఏ అమూల్య, అండర్ - 17 బాలికల విభాగంలో కే సాత్విక్, పి గౌతమ్, ఎస్ సుద్దుదన్, వి మయూర్ కైవల్య రాం, ఈ యేశ్వంత్ లు గెలుపొంది విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో నల్లుల శివ, దామెర్ల రామ సిద్దయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చదరంగం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య, చీఫ్ ఆర్బిటార్ ఏ కల్పన, పాఠశాల పిఈటి లు కే కుమార్, ఆసిఫాబాద్ జిల్లా చెస్ జాయింట్ కార్యదర్శి రవీందర్, ఎస్జీఎఫ్ ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఆర్గనైజర్ ఏ శ్రీనివాస్, నల్లుల శంకర్, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పిడి, పిఈటి లు పాల్గొన్నారు.

క్షేమంగా విద్యార్థులు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని సాయికుంట ప్రాంతంలో గల గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలోని 10వ తరగతికి చెందిన 12 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, వీరిని మంచిర్యాలలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి, ప్రత్యేక వైద్య నిపుణుల సమక్షంలో వైద్య సేవలు అందించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రస్తుతం అందరి విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. వీరి అనారోగ్యానికి కారణం తెలుసుకునేందుకు ఫుడ్ సేఫ్టీ అధికారులు త్రాగునీరు, ఆహారం నమూనాలను సేకరించడం జరిగిందని, పాఠశాలలో ఇతర విద్యార్థుల ఆరోగ్య పరీక్షల నిమిత్తం ప్రత్యేక వైద్య నిపుణులను పంపించి, వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ఆర్ఓ ప్లాంట్ తో త్రాగునీటిని అందించడం జరుగుతుందని, విద్యార్థినుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారులు త్రాగునీరు, ఆహారాన్ని, అస్వస్థతకు గురైనా విద్యార్థులు తమ ఇంటి వద్ద నుండి తెచ్చుకున్న పచ్చడిని సైతం పరీక్షల నిమిత్తం ల్యాబ్ నకు పంపించడం జరిగిందని తెలిపారు. ప్రజల భయాందోళనలు తొలగించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

నేడే నాగులంచ రానున్న రాష్ట్ర ఉపముఖ్యమత్రి మల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం. నాగులవంచ గ్రామం లో 07-11-2024 తేదీ గురువారం సాయం త్రం 04:00 గంటలకు రాష్ట్ర ఉపముఖ్యమత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన. పంచాయతీరాజ్ శాఖ నుండి విడుదల అయిన నిధులతో శంకుస్థాపన కార్యక్రమలు. నాగులవంచ- తిరుమ లాపురం చింతకాని బీటీ రోడ్డు , నాగులవంచ తిమ్మినేనిపాలెం- తిరుమలాపురం ఐ రోడ్డు వరకు బీటీ రోడ్డు కు శంకుస్థాపన చెయ్యటానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యలు మల్లు భట్టి విక్రమార్క వస్తున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు, మండల అనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాని జయప్రదం చెయవల్సిందిగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుఅంబటి వెంకటేశ్వరరావు కోరినారు.

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

టి.టిడిపికి పూర్వ వైభవం తీసుకువస్తాం

పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ప్రతి కార్యకర్త పార్టీ సభ్యత్వం నమోదు చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభ్యత నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ గావించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకోవడం వలన ప్రతి కార్యకర్తకు ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ తో పాటు మరణించిన వారికి తక్షణసాయంగా పదివేల రూపాయలు పార్టీ ప్రకటించినట్టు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు మల్లాది హనుమంతరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రధాన ప్రతిపక్షంగా టిడిపి ఉండబోతుందని దానికి అనుగుణంగా ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జిల్లా నాయకులు భాగం రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గం సభ్యత్వ నమోదులో ముందంజలో ఉండాలని గ్రామస్థాయి నుంచి సభ్యత్వ నమోదుకు ప్రణాళిక రూపొందించి దానికనుగుణంగా పనిచేయాలని అన్నారు. జిల్లా కన్వీనర్ గా ఎన్నికైన రామనాథం ను బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువా తో ఘనంగా సన్మానించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శుభ సూచకంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మైనేని రవికుమార్, తూము పురుషోత్తం, రావూరి మంగయ్య, బంధం హుస్సేన్, మామిళ్ళ నరసింహారావు, మందేపూడి గోర్కే, పారా వెంకటేశ్వరరావు ఎస్.కె ఖాసిం మందెపూడి మోహన్ రావు, బొగ్గవరపు రామచంద్రయ్య, పులగం హనుమంతరావు, కంచేటి వెంకటేశ్వర్లు, ఏనుగు శంకర్రావు ఏనుగు రంగా, బంధం అనిల్, సాదినేని సీతారామకృష్ణ,బంధం అనిల్, కొమ్మినేని సైదయ్య,తూటి పల్లి శ్రీను, చిత్రాల వెంకటేశ్వర్లు,రాచ బంటి నవీన్,చావ హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

27 మందికి కమ్యూనిటీ సర్వీస్ శిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

వాహనదారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, వాహనాలు నడపాలని మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి సత్యనారాయణ సూచించారు. ఇటీవల జిల్లా కేంద్రంలో మద్య సేవించి వాహ నాలు నడిపి, పట్టుబడ్డ 27 మంది వాహనదారులను బుధవా రం మంచిర్యాల్ లోని ఫస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి కోర్టులో హాజరు పర్చగా, 27 మందికి కమ్యూనిటీ సర్వీస్ శిక్షలో జిల్లా మాత శిశు కేంద్రం ఆసుపత్రిలో వారం రోజులపాటు పారిశు ద్ధ్య పనులు నిర్వహించాలని శిక్షను విధించారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పట్టణంలోని ప్రాణహిత కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించాలని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ ను ప్రాణహిత కాలనీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు కోరారు. ఈ మేరకు సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఎస్ రాజశేఖర్ కి వినతిపత్రం అంద జేశారు. అనంతరం సొసైటీ అధ్యక్షుడు మంద వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, గత కొంతకా లంగా ప్రాణహిత కాలనీలో కొంతమంది యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి, కాలనీ లో కాలనీవాసులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. కాలనీలోని ప్రజల రక్షణ కోసం కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించుకోవడం జరిగిందని, దానికి సహాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ, అన్ని ప్రాంత ప్రజలు తమ ఏరియాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే సమాజంలో జరిగే నేరాలను నివారించుకోవచ్చునని, అందరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

అప్రెంటిస్ షిప్ మేళాను సద్వినియోగం చేసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నవంబర్ 11న నిర్వహించు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్ షిప్ మేళాను జిల్లాలోని ఐటిఐ పూర్తి చేసిన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని పట్టణంలోని ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ జి దేవనంద్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ కు చెందిన ప్రముఖ కంపెనీలు ఈఅప్రెంటిస్ షిప్ మేళాకు హాజరవుతున్నారు.

అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

అక్రమంగా మహారాష్ట్రకు రవాణా చేస్తున్న 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందారం నాజిర్ పల్లి వంతెన వద్ద టాస్క్ ఫోర్స్ సిఐ ఎం రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ లచ్చన్న, సిబ్బంది మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న పిడిఎఫ్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీసులు మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలోని అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామం నుండి బొలోరా వాహనం (ఏపీ 29డబ్ల్యూ 7937) లో అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్న 20 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కేసులో నిందితుడు పాస్తాము రామచందర్ పరారీలో ఉ ండగా, రేవిల్లి ప్రశాంత్ ను అదుపులోకి తీసుకోవడం జరిగిందని, స్వాధీనం చేసుకున్న పిడిఎస్ బియ్యాన్ని, బొలెరో వాహనాన్ని, నిందితులను, రెండు సెల్ ఫోన్లను తదుపరి విచారణ నిమిత్తం జైపూర్ పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందని తెలిపారు.

ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలి.

ఖాతాదారులకు బ్యాంకు లావాదేవీలు పై అవగాహన సదస్సు

పాల్గొన్న బ్యాంక్ సిబ్బంది సాహితి, శివ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రావినూతల గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ఏపీజీవీబీ బ్యాంక్ సిబ్బంది అకౌంటెంట్ సాహితి క్యాషియర్ శివ లు బ్యాంకు ఖాతాదారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాతాదారులకు బ్యాంకు వారు పలు రకాల అవకాశాలు కలిగిస్తున్నారని ఖాతాదారులు వాటిని వినియోగించ ుకోవాలని కోరారు. ఖాతాదారులకు లైఫ్ ఇన్సూరెన్స్ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం లతోపాటు మరెన్నో పథకాలు అందుబాటులో ఉన్నాయని ఖాతాదారులు వాటిని వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వినోద్, గ్రామ దీపిక కృష్ణవేణి,సునీత,శైలేజ, ఉష ,బ్యాంక్ మిత్ర స్వప్న,పంచాయతీ సిబ్బంది ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 07-11-2024

రావినూతల పంచాయతీ కార్యదర్శి విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి

అదనపు పంచాయతీ కార్యదర్శి గా వినోద్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రావినూతల గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న నాయు డు వెంకట రమణ విధులకు గైరహాజరు కావడం, ఫోన్ చేసిన స్పందించకపోవడంతో , ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ విధులకు గైరహాజరు కావడంతో ఆమెపై చర్యలు తీసుకునేందుకు ఎంపీఓ వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి ఎంపీడీవో ఆర్ రమాదేవికి ఆమె విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తూ ఉన్నట్లు ఆమెకు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి పై చర్యలు నిమిత్తం మండల ఉన్నతాధికారులు ఆమెపై చర్య లు తీసుకునేందుకు ఖమ్మం జిల్లా పంచాయతీ అధికారికీ తెలియజేశారు. ఆమె స్థానంలో ప్రస్తుతం సీతానగరం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న వినోద్ ను రావినూతుల పంచాయతీ అదనపు కార్యదర్శి నియమించారు.

సర్వే కార్యక్రమంలో పాల్గొన్న డిపిఓ చంద్రమౌళి

- పారిశుద్ధ కార్మికులు వారంలో ఒకరోజు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించాలి

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి డిపిఓ చంద్రమౌళి అన్నారు. బుధవారం చంద్రుగొండలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి స్టిక్కర్ వేసి ఇంటి యజమాని వివరాలను క్లుప్తంగా రాసుకోవాలన్నారు. స్టిక్కర్లు కూడా ఒకే వరుసలో వేసుకుంటూ వెళ్లి క్రమ సంఖ్యలో ఇంటి యజమానుల పేర్లను నమోదు చేయాలన్నారు. ఈ స్టిక్కరింగ్ కార్యక్రమం మూడు రోజులు గ్రామాల్లో కొనసాగుతుందన్నారు. ఎవరి ఇంటికి ఐనా స్టిక్కరింగ్ రాకుంటే వెంటనే ఆ గ్రామపంచాయతీ కార్యదర్శి, లేదా స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్తే వెంటనే ఆ ఇంటికి కూడా స్టిక్కరింగ్ వేయడం జరుగుతుందన్నారు. స్టిక్కరింగ్ అయిపోయిన అనంతరం సర్వే నిర్వహించే సమయంలో ఆయా గ్రామాల్లో టంకా వేయించి ప్రజలందరికీ తెలియజేస్తామన్నారు. అనంతరం గ్రామంలో కలియతిరిగి పారిశుద్ధ పనులను పరిశీలించారు. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ఇంటి స్థలాల్లో పిచ్చి మొక్కలు, మురుగునీరు నిలువ లేకుండా, ఆ స్థల యాజమానికి తెలియజేసి వాటిని వెంటనే తొలగించేలా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వారంలో ఒకరోజు పారిశుద్ధ కార్మికులు పూర్తిగా ప్లాస్టిక్ వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు, వాడిపడేసిన వాటర్ బాటిల్స్, సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఖాన్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, సిపిఎస్ అంబేద్కర్ పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు, పంచాయతీ గుమ్మస్తా సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మందులు వాడడం కంటే ముందు జాగ్రత్తలు చాలా అవసరం

అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) కోటేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

జిల్లా పోలీసు సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) కోటేశ్వరరావు సూచించారు. ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సింధూశర్మ ఆదేవానుసారం నిజామాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉచిత వైద్య శిబిరాన్ని పోలీస్ శాఖ ఆధ్వర్యం లో మెడికవర్ హస్పటల్ నిజామాబాద్ సౌజన్యంతో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) కోటేశ్వర రావు, అదనపు డి.సి.పి (లా అండ్ ఆర్డర్) బస్వారెడ్డి, అదనపు డి.సి.పి (ఎ.ఆర్) శంకర్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భముగా అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) కోటేశ్వరరావు మాట్లాడుతూ సిబ్బంది ఎల్లప్పుడు విధుల నిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందన్నారు. అంతేకాకుండా ఆరోగ్యం పై అవగాహన ఎంతో ముఖ్యమని, సిబ్బంది కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రస్తుత పరిస్థితులలో వ్యాధులు ఏంతో వేగంగా విస్తరిస్తున్నాయని సూచించారు. వ్యాధుల భారీన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో క్షేమమని తెలిపారు. అయితే మనం తీసుకునే అన్నిరకాల ఆహార పదార్థలలో కల్తీ చాలా ఉందని, కొన్ని వ్యాదులకు గతంలో వైద్యం అందుబాటులో ఉండేది కాదని, ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాదునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రత్యేకంగా ఇ.సి.జి, 2 డిఈకో, బిపి, కంటి కరీక్ష, రాండమ్ బ్లడ్ షుగర్, సి.బి.పి (కంప్లీట్ బ్లడ్ పిక్చర్) దంత పరీక్షలు తదితర వైద్య పరీక్షల ద్వారా ఈ వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి ఇతర వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. మనకు అందుబాటులో ఉన్న ఆరోగ్య భద్రతను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతీ సంవత్సరం ఒక్కసారైన మన ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించాలని ఆయన సూచించారు. మందులు వాడటం కంటే ముందు జాగ్రతలు తీసుకోవడం మంచిదని సూచించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే ఈ వైద్య శిబిరంలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలోని సిబ్బంది, పోలీస్ కార్యలయం సిబ్బంది, పోలీస్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది, హోమ్ గార్డు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా సుమారు 370 మంది సిబ్బంది పరీక్షలు సద్వినియోగ పర్చుకున్నారు. ఈ కార్యాక్రమంలో నిజామాబాద్, బోధన్, స్పెషల్ బ్రాంచ్ ఎ.సి.పిలు, రాజా వెంకట్ రెడ్డి, పి. శ్రీనివాసులు, ఎస్. శ్రీనివాస్ రావ్, రిజర్వు ఇన్స్పెక్టర్స్ తిరుపతి (ఎమ్.టి.ఓ), శ్రీనివాస్ (వెల్ఫేర్), పోలీస్ యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సరళ, దేవాగౌడ్ పోలీస్ స్టాఫ్, డాక్టర్లు సందీప్ రావ్ (కార్డియాలజిస్ట్), ప్రశాంత్ (పర్మనాలజిస్టు), దత్తు రాజు (జనరల్ మెడిసిన్), కౌశిక్ (జనరల్ సర్జన్), రామకోటేశ్వర రావ్ (ఆర్థోపెడిక్), సుష్మ నాగసూరి (గైన కలజిస్టు), అజయ్ కుమార్ (కిడ్నీ), సాంబశివరావ్ (డెంటల్), వెంకట్ (పిడియాట్రిక్), శ్రీ వెంకటేశ్ (కంటి వైద్యులు), సిబ్బంది, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు షకీల్ పాషా పాల్గొన్నారు.

అప్పుల వేధింపులతో యువకుని ఆత్మహత్య..

అశోక్ సాగర్ చెరువులో పడి మృతి

వేధింపుల్లో ఓపోలీస్ అధికారి

పోలీస్ స్టేషన్ కు పిలిపించి బెదిరింపులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అప్పుఇచ్చిన వారి బెదిరింపులు తాళలేక ఓ యువకుడు ఆత్మహత్య కు పాల్పడ్డాడు.. గత రెండున్నర నెలల క్రితం అప్పుఇచ్చిన వ్యక్తి వేధింపులకు యువకుడు విషం తాగినా వేదింపులు ఆగలేదు.తన చెల్లెలి బంగారాన్ని కుదవపెట్టి మూడు లక్షల వరకు ఇచ్చినా అవి వడ్డికే అవుతాయని మిగిలిన డబ్బులు ఎప్పుడు ఇస్తావని పోలీస్ శాఖలో పనిచేసే మామ అల్లుళ్ళు వేదించడంతో ఆయువకుడు ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులోని అశోక్ సాగర్ లో దూకి ఆత్మ హత్యకు పాల్పడ్డాడు.. అప్పిచ్చిన వ్యక్తి మామ పోలీసు శాఖలో పని చేస్తూ యువకుడిని పలుమార్లు పోలీస్ స్టేషన్లో పిలిపించి బెదిరింపులకు పాల్పడ్డాడు.అంతేకాకుండా యువకుడిని కొన్ని రోజుల పాటు పోలీస్ స్టేషన్ చుట్టు తిప్పుతూ డబ్బులు చెల్లించేందుకు ఒప్పించేందుకు ప్రయత్నాలు సైతం చేశారు.ఈక్రమంలో ఆటోనగర్ కు చెందిన సయ్యద్ హబీబ్ అజర్ (32) వేధింపులు తాళలేక మంగళవారం ఆత్మహత్యకు పాల్పడగా బుధవారం ఉదయం అశోక్ సాగర్ లో శవమై తేలాడు. ఇంటి నుంచి వెళ్లిన అజర్ అశోక్ సాగర్ చెరువులో దూకి బలవన్మరణానికి కారణం అప్పులు ఇచ్చిన పూలాంగ్ కు చెందిన షేక్ అర్షద్ ఆలీ వేదింపులే కారణమని తెలిసింది.ఆయువకుడి నుంచి ప్లాట్లలో పెట్టుబడుల కోసం అజర్ అప్పుగా డబ్బులు తీసుకున్నాడు.అందులో నష్టం రావడంతో తీసుకున్న మొత్తానికిగాను వడ్డీలకు వడ్డీలు కట్టాలని అర్షద్ ఆలీ వేదింపులు అధికమయ్యాయి. అంతేకాకుండా అర్షద్ ఆలీ మామ పోలీసు శాఖలో ఏఎస్సై పనిచేస్తుం డడంతో అనేకమార్లు అజర్ ను పోలీస్ స్టేషన్ కు పిలిపించి బలవంతంగా అప్పుని వసూలు చేసేందుకు ప్రయత్నం చేశారు. రెండున్నర నెలల క్రితం వారి వేదింపులు భరించలేక హబీబ్ అజర్ పురుగులమందు తాగాడు. అయినప్పటికి వేదింపులు తగ్గకపోవడంతో తన వద్ద ఉన్న లక్ష రూపాయలతో పాటు తన చెల్లెలి బంగారు నగలను తాకట్టుపెట్టి మరో రెండు లక్షలు మొత్తంగా రూ.3లక్షలు చెల్లించారు. అయితే అప్పు తీసుకున్న సమయానికి చెల్లించే సమయానికి వ్యత్యాసం ఉందని,వడ్డీకి వడ్డీ కావాలని అజర్ ను మామా అల్లుళ్లు వేదించినట్లు తెలుస్తుంది.రెండు రోజుల క్రితం కూడా వారి వేదింపులు భరించలేక రూ.20వేలు కట్టినట్లు తెలిసింది. అప్పు చెల్లించేందుకు అజర్ కు గడువు ఇచ్చి కట్టకపోతే నువ్వు చచ్చిపోయినా డబ్బులు మాత్రం వసూలు చేస్తామని బెదిరించడంతో ఆత్మహత్య చేసుకున్నాడని స్థానిక పోలీస్ స్టేషన్ లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.

పోడు భూముల్లో ఉన్న బోర్లకు విద్యుత్ మోటారు కలెక్షన్ ఇవ్వండి

రేంజ్ కార్యాలయం ఎదురుగా పోడు వ్యవసాయదారులు నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పోడు పట్టాల భూముల్లో ఉన్న బోర్లకు మోటార్లు పెట్టుకునేందుకు విద్యుత్ కలెక్షన్ల అనుమతి ఇవ్వాలని పోడు సాగుదారు రైతులు బుధవారం చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఎదురుగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పోడు సాగుదారులు మాట్లాడుతూ... అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం బీట్ పరిధిలో ఉన్న పోడు భూములను గత ప్రభుత్వం వెంకటాపురం గ్రామానికి చెందిన 37 మంది పోడు గిరిజన రైతులకు సుమారు 90 ఎకరాలకు పోడు పట్టాలు ఇచ్చిందని. దీంతో రైతులందరూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనల మేరకు రైతులందరూ ఏకమై పామాయిల్ పంట వైపు మొగ్గు చూపడం జరిగిందన్నారు. దీంతో పోడు భూమిని చదును చేసి 15 బోర్లు వేయించామని, అలాగే ఒక్కొక్క బోర్ కింద విద్యుత్ శాఖ అధికారులకు రూ 7000 చొప్పున 15 డీడీలు కూడా కట్టామన్నారు. కానీ విద్యుత్ శాఖ అధికారులు బోర్లకు విద్యుత్ కలెక్షన్ ఇవ్వడానికి ఫారెస్ట్ అధికారుల నుంచి అనుమతిని అడిగారని. దీంతో ఫారెస్ట్ అధికారులను అనుమతి కోరగా వారు నిరాకరించడంతో రైతులందరూ కలిసి రేంజ్ కార్యాలయం ముందు నిరసన తెలిపడం జరిగిందన్నారు. ప్రభుత్వాలు పంట పండించుకునేందుకు అనుమతిలుస్తుంటే ఫారెస్ట్ అధికారులు కావాలని చెప్పి విద్యుత్ కలెక్షన్లు ఇవ్వకుండా ఆటంకం కలిగిస్తున్నారని. దేవుడు కరుణించిన పూజారి వరుమివ్వని చందాగా ఫారెస్ట్ అధికారులు తీరు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయంపై ఫారెస్ట్ రేంజ్ అధికారి సిహెచ్ ఎల్లయ్య ను వివరణ కోరగా... రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పోడుపట్టాలలో విద్యుత్ మోటార్లకు అనుమతి లేదన్నారు. కేవలం సోలార్ మోటార్ల ద్వారానే బోర్లు నడుపుకోవడానికి అనుమతి ఉందని పట్టాదార్ పాస్ పుస్తకంలో స్పష్టంగా తెలియజేయడం జరిగిందన్నారు.. కానీ రైతులు దానికి విరుద్ధంగా విద్యుత్ కలెక్షన్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఇదే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోడు రైతులు చింటాం నరసింహారావు, తోట కృష్ణయ్య, జవ్వాది వీరభద్రం, మడివి కృష్ణ, మడి గోకరాజు, కుర్సం నాగరాజు, తాటి వెంకటేశ్వర్లు, తాటి వరమయ్య, మడి రాజు, తదితరు రైతులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ ఇంటింటి సభ్యత్వ నమోదు

పాల్గొన్న పార్లమెంటు సభ్యత్వ నమోదు కమిటీ మెంబర్ చెన్నయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

తెలుగుదేశం పార్టీ ఇంటింటి సభ్యత నమోదు కార్యక్రమం చంద్రుగొండ మండలంలో ఘనంగా జరుగుతుందని ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ సభ్యత నమోదు కమిటీ మెంబర్ తేల చెన్నయ్య అన్నారు. బుధవారం చంద్రుగొండ మండలం ఆయన్న పాలెం గ్రామంలో చేపట్టిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు సభ్యత్వం నమో కమిటీ మెంబర్ తెల చెన్నయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఖమ్మం పార్లమెంటు పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగుతుందన్నారు ప్రజలు కూడా స్వచ్ఛందంగా వచ్చి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొంటున్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు సభ్యత హడాక్ కమిటీ సభ్యులు కుదుమూరి సత్యనారాయణ, మండల నాయకులు వారాధి సత్యనారాయణ, చాపలమడుగు వెంకటేశ్వర్లు, సున్నం శోభన్, బి విజయలక్ష్మి, బాలు ప్రసాద్, చిట్టిబాబు, లాల్ మహమ్మద్, కిరణ్, పోట్రూ వేణు, రామారావు, మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 07-11-2024

విద్యుత్ అధికారులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

టైమ్స్ అఫ్ వార్త, నాగారం

మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన రైతు ఆకుల నాగయ్య కు చెందిన సుమారు 90000 ఎద్దు ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో బుధవారం రైతు విద్యుత్ ఏఈ లైన్మెన్ నిర్లక్ష్యంతో ఎద్దు చనిపోయిందని నాగారం పోలీస్ స్టేషన్లో విద్యుత్ అధికారులపై ఫిర్యాదు చేశారు. అనంతరం వెటర్నరీ డాక్టర్ చే పోలీసులు పంచనామ నిర్వహించారు.

సమగ్ర కుటుంబ సర్వేలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరి లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని వార్డ్ ఆఫీస్ బాగ్ అమీర్ నుండి తెలంగాణ రాష్ట్రంలో సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటా సర్వే) ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వేను వార్డ్ ఆఫీసర్ వహీద్ అలీ సి ఓ పాపా గౌడ్ తో కలిసి ప్రారంభించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి గడప గడపకు వెళ్లి సుమారు 55 అంశాలకి వివరాలను సేకరించాలి కావున ఓపికతో సమగ్రంగా నిజాయితీతో తీసుకొని వాళ్లకి రాబోయే రోజుల్లో ఉపయోగపడే విధంగా చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ వహీద్ అలీ, సిఓ పాప గౌడ్, సర్వేలో పాల్గొనవలసిన వివిధ విభాగాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ సమగ్ర కులగణన సదస్సులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధి బోయిన్పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రంలో మంగళవారం జరిగిన సమగ్ర కులగణన సదస్సుకు ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభ విపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ప్రారంభించనున్న కులగణనపై ప్రజలు, మేధావులు, వివిధ సామాజిక వర్గాల వారి సలహాలు, సూచనలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి చైర్మన్ మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనురాధ టింబర్ డిపో వద్ద కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వాగత వేదిక వద్ద కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరావు,బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, పొడుగు అప్పారావు, శ్రీధర్ చారి, బాబురావు, రామకృష్ణారెడ్డి, శేషగిరి నాయుడు, గోపాల్ చౌదరి, కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నైపుణ్యం ఉంటేనే ఉద్యోగాలు

మొదటి పేజీ తరువాయి)..

రాణించాలి" అని వారికి సూచించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నవంబర్ 14న వేలాది మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా 100కు డయల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. వ్యసనాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయనీ, వాటికి దూరంగా ఉంటూ ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతను అలవరచుకోవాలని వారికి మార్గనిర్దేశం చేశారు సామాజిక న్యాయం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు, నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఉన్నత చదువులు చదివి భవిష్యత్‌లో సచివాలయంలో అడుగు పెట్టి, పరిపాలనలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు బలరాం నాయక్, రామసాయం రఘురాం రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న

రియల్ ఎస్టేట్ మార్కెట్లలో హైదరాబాద్ ఒకటి..

కేటీఆర్ గత పది సంవత్సరాల మీ దరిద్ర పాలన ప్రజలు ఇంకా మరిచిపోలేదు..

టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

రాష్ట్రంలో బిల్డర్లు పర్మిషన్ లు తీసుకోవడమే కష్టమైందని, కేవలం బ్లాక్ మెయిల్ దందా కోసమే హైడ్రాను తీసుకొచ్చారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్రంగా ఖండించారు. బుధవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కెటిఆర్ పదకొండు నెలలవుతున్నా ముఖ్యమంత్రి రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి ఒక్క మంచి నిర్ణయం తీసుకోలేదని అనడానికి మీకు నోరెలా వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్లో కేవలం హైదరాబాద్ నగరానికి పదివేల కోట్ల రూపాయలు కేటాయించింది. ఈ హైదరాబాద్ నగరం ఇంతగా అభివృద్ధి చెందడానికి కారణం, రియల్ ఎస్టేట్ రంగాన్ని

ఉన్నత స్థాయికి తీసుకెళ్లింది. 2004 -2009 వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గత సంవత్సరం కంటే ఈ జులై సెప్టెంబర్ నెలలో 19500 యూనిట్ల ప్లాట్లు అమ్మడం జరిగిందని, దాదాపుగా గతేడాది కంటే ఏడు శాతం అధికంగా ఆదాయం వచ్చిందని రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్, రెవిన్యూ రికార్డ్స్ చెప్తున్నాయని అన్నారు. కేటీఆర్ బిల్డర్లు పర్మిషన్ లు తీసుకోవడమే కష్టమైందని అంటున్నారు, హైటెక్స్ లో నేరేడ్మో ఆధ్వర్యంలో ప్రాపర్టీ షో పెడితే ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వచ్చి బిల్డర్లకు మనో ధైర్యాన్ని కల్పించి మీకు తోడుగా ఉంటామని మీరు చేపట్టే అన్ని కార్యక్రమాలకు మేము అండగా ఉంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజలకి వ్యాపారస్తులకు అందరికి అనుకూలమైన ప్రభుత్వమన్నారు. హైడ్రా అనేది స్వచ్ఛమైన హైదరాబాద్ నగరాన్ని అందించడానికి నాళాలు, చెరువులు కబ్జాలు, అక్రమ కట్టడాలు అరికట్టడానికి, ప్రభుత్వ భూములు కాపాడడానికి తీసుకొచ్చిందన్నారు. ఈ హైదరాబాద్ నగరం భ్రష్టు పట్టడానికి, చెరువులు నాళాల కబ్జాలకు, అక్రమ కట్టడాలకు మీ ఎమ్మెల్యేలు, మీరే కారణం కాదా అని ప్రశ్నించారు. కేవలం ఈ పదకొండు నెలల కాలంలో నిర్మాణ రంగం కిందామీదయ్యింది అంటున్నారు. గత పది ఏళ్లలో మీరు తీసుకున్న నిర్ణయాలు కాదా, మున్సిపల్ శాఖ మంత్రిగా మీరు ఇచ్చిన పర్మిషన్ లు కాదా, మీ నాయన ప్రభుత్వ భూములు అమ్మి హైప్ చేసింది మీరు కాదా ఆ తప్పులన్నీ మీరు చేసి కాంగ్రెస్ వల్లే ఇలా అయిపోతుందని అనడం ఏంటని ప్రశ్నించారు.

సత్యమేవ జయతే.. ఎప్పుడు సత్యమే గెలుస్తుంది..

బిజెపి ఏనుగుల తిరుపతిపై కేసు నమోదు,క్రైమ్ నెం : 863

న్యాయం చేసిన సిపీ అవినాష్ మహంతికి కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్ట్ మహమ్మద్ హబీబ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జర్నలిస్టును చెప్పుతో కొడతానని బెదిరించడమే కాకుండా, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో తిరగకుండా చేస్తానని బెదిరించిన ఓల్డ్ బోయిన్ డివిజన్ బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఏనుగుల తిరుపతిపై అల్వాల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 5వ తేదీన క్రైమ్ నెంబర్ 863/2024, అండర్ సెక్షన్ 351, 352 బిఎన్ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. జర్నలిస్తు మహమ్మద్ హబీబ్ ఫిర్యాదు మేరకు ఆల్వాల్ పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే వాస్తవానికి జర్నలిస్తు మహమ్మద్ హబీబ్ గత నెల 9వ తేదీన తన పట్ల జరిగిన అన్యాయంపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. బిజెపి నాయకుడు కాబట్టి కేసు చెయ్యాలో లేదో

అలోచించడంలో ఆల్వాల్ పోలీసులు తీవ్ర నిర్లక్ష్యం చేశారు. కేసు నమోదు చెయ్యడంలో ఆల్వాల్ పోలుసులు చేసిన నిర్లక్ష్యం కారణంగా ఒక రోజు అర్ధరాత్రి 1గంట సమయంలో కొందరు గంజాయి బ్యాచ్ పోకిరిలు జర్నలిస్టు మహమ్మద్ హబీబ్ ఇంటిపై దాడికి పాల్పడి భయబ్రాంతులకు గురించేశారు. ఆల్వాల్ పోలీసులు చేసిన నిర్లక్ష్యం కారణంగా జరిగిన దాడి ఘటనను సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మహంతికి స్వయంగా కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసి వివరించాడు మహమ్మద్ హబీబ్. సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మహంతి, ఆదేశాల మేరకు ఎట్టకేలకు ఆల్వాల్ సిఐ రాహుల్ దేవ్ ఫిర్యాదును కోర్టుకు సిఫారసు చేసి, కోర్టు ఆదేశాలమేరకు చివరకు కేసు నమోదు చేశారు. సత్యమేవ జయతే అన్నట్టు, ఎప్పుడు సత్యమే గెలుస్తుంది అన్నారు హబీబ్. అన్యాయాన్ని చెదరగొడుతూ న్యాయం చేసిన సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మహంతికి కృతజ్ఞతలు తెలిపారు మహమ్మద్ హబీబ్..

శ్రీ సిద్ధి వినాయక భ్రమరాంబ మల్లిఖార్జున దేవాలయంలో పాకశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి

కెపి.హెచ్‌బి డివిజన్ 4 వ ఫేజ్ శ్రీ సిద్ధి వినాయక భ్రమరాంబ మల్లిఖార్జున దేవాలయములో అయ్యప్ప సన్నిధానము దేవతా పాకశాల ను యం ఎల్ ఎ మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ రావు, అడుసుమల్లి వెంకటేశ్వర రావు, రాజేష్ రాయ్, సాయి బాబాచౌదరి , భవాని , శేఖర్ రెడ్డి, రామయ్య, శ్యామ్ సుందర్, అప్పారావు , రమా, తదితరులు పాల్గొన్నారు..

మధ్యాహ్నం భోజన పథకాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని ముష్టికుంట్ల జడ్పీహెచ్ఎస్ ప్రాథమిక పాఠశాలలను మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ , ఎంపీడీవో ఆర్ రమాదేవి,మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్యతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క హాజరు నమోదు శాతం, మధ్యాహ్న భోజన పథకం యొక్క పనితీరు,పాఠశాల యొక్క మౌలిక వసతులు సదుపాయాలు కల్పన గురించి ఉపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతోనే కలిసి భోజనం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వ ఆశయాలకు అనుగునంగా పనిచేస్తూ విద్యార్థుల యొక్క ప్రగతిని పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను ప్రతి బుధవారం మండల అధికారులు అందరూ కలిసి పరిశీలిస్తామని తెలిపారు, కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి డివిజన్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

అసెంబ్లీ ఎన్నికల్లో ఓల్డ్ బోయిన్ పల్లి నాయకులు కార్యకర్తలు సమిష్టి కృషి వల్ల నియోజకవర్గంలోనే అత్యంత మెజారిటీ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్లో వచ్చిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్లో స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరయ్యారు. ఈ సమావేశంలో కార్యకర్తలు తమ డివిజన్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసామన్నారు. డివిజన్లోని బోయిన్ చెరువు అభివృద్ధి పనులు రోడ్లు డ్రైనేజీ పనులు మంచినీటి వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి సమస్యలను రాకుండా చూసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వ ఆధ్వర్యంలో నియోజకవర్గం పైన ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకోవడం దారుణమని అదేవిధంగా అధికారులు పనులు చేయకుండా నిర్లక్ష్య వైఖరికి పాల్పడుతున్నారన్నారు. డివిజన్లో వీధిలైట్ల కోసం అధికారులను సంప్రదించగా రెండు నెలల సమయం పడుతుందని చెప్పడం విడ్డూరమన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ప్రజలు కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రభుత్వంలో 6 గ్యారంటీలను గాలికి వదిలేసి గారడి చేయడం తప్ప అభివృద్ధి దృష్టిసారించలేదని ప్రభుత్వ ఏర్పడి సంవత్సరకాలం దగ్గరవుతున్న అభివృద్ధి మాత్రం శూన్యమని ఇప్పటికైనా అభివృద్ధిపై దృష్టి సారించి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ సమావేశములో ఇర్ఫాన్ , నరేందర్ గౌడ్, మక్కల నరసింగరావు, బాలరాజ్, ఎజాజ్, జంగయ్య, ఉదయ్ యాదవ్, అవినాష్, లలిత, అనురాధ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

మూసి పునర్జీవ సీఎం పాదయాత్ర

మొదటి పేజీ తరువాయి)..

సెక్యూరిటీ ప్రొటెక్షన్ కోసం ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశంతో పాటు మున్సిపల్ చైర్మన్ చిట్టి వెంకటేశ్వర్లు, భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళ పల్లి రవికుమార్, పోతన ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన లో అధికారులు పంచాయతీ

నువ్వెంత అంటే నువ్వెంత అనుకుంటూ ఆర్ బి, ఇరిగేషన్ శాఖ అధికారుల మధ్య పంచాయతీ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 8 న వలిగొండ మండలం సంఘం భీమ లింగంపల్లి మూసి లించేందుకు పర్యటించనున్న సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ అండ్ బి, ఇరిగేషన్ అధికారుల మధ్య గొడవలు చోటుచేసుకున్నాయి. ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇరిగేషన్ శాఖ డి ఈ అధికారుల మధ్య జిల్లా అదనపు కలెక్టర్ సమక్షంలోనే గొడవకు దిగటం నీవెంత్ అంటే నీవెంత అనుకోవడం గమనార్హం. పనులన్ని తమ శాఖ అధికారుల మే చేపడుతున్నామని, ఇరిగేషన్ శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని ఒకరినొకరు ఆరోపించుకున్నారు. ముసి నది ప్రక్షాళనే ధ్యేయంగా ముఖ్యమంత్రి పర్యటన సభా స్థల పరిశీలన కోసం ఒకవైపు ప్రజాప్రతినిదులు అధికారులు పర్యటిస్తుంటే రెండు శాఖల అధికారులు గొడవకు దిగటం చూసి ఆవాక్కైయారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066